నీలగిరి నిత్యపద్యం
ఆటవెలది

కాశి పయనమన్న కాటికే మేమంటు
వెళ్ళిరంట నాడు వేదనగను
వేలజనులు నేడు వేడుకగను కదలి
వారనాసికేగె వాంఛితముగ

మీ
విజయప్రసాద్ నలుమాసు

RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక




విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 115 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | గురువారం | 24-7-2025 పేజిలు -8 | వెల: రూ. 5.00

## పార్లమెంట్‌లో ఆగని విపక్షాల రగడ

- మూడోరోజు ఉభయసభలు వాయిదా

న్యూఢిల్లీ,
ప్రభుత్వ మొండి వైఖరితో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా మూడవ రోజు ఎలాంటి చర్చ లేకుండా తుడిచిపెట్టుకుపోయాయి. బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ బుధవారం ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు ప్రదర్శిస్తూ చర్చ జరపాల్సిందేనని పట్టుబట్టాయి. బుధవారం ఉదయం ప్రారంభమైన వెంటనే ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి. తిరిగి సమావేశమైన వెంటనే మరో రెండుసార్లు వాయిదా పడ్డాయి. మంగళవారం కూడా పార్లమెంటు ఎలాంటి కార్యకలపాలను నిర్వహించలేదు. రాజ్యసభ ప్రారంభం కాగానే బీహార్

-మిగతా 2 లో



## దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి చేయాలి

### తెలంగాణ నేతలకు బీజేపీ అన్యాయం చేస్తోంది

- ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామా విచారకరం
- కులగణన సర్వే డేటా కావాలంటే ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో ప్రవేశపెడతాం
- మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు.
- ఢిల్లీ మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి డిమాండ్

న్యూఢిల్లీ,
బిజెపికి చిత్తశుద్ది ఉంటే బండారు దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సిఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో బిసి అయిన దత్తాత్రేయకు ఛాన్స్ ఇవ్వాలని అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓబీసీలకు న్యాయం చేయాలని భాజపాని కోరుతున్నానని అన్నారు. కేంద్ర పదవుల్లో

-మిగతా 2 లో



## పదేళ్లలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారు

- ఓ దశలో ఆర్టీసీ మనుగడపైనా ఆందోళన
- ఇప్పుడిప్పుడే సంస్థను లాభాల్లోకి తెస్తున్నాం
- 200 కోట్ల ప్రయాణాల పూర్తి వేడుకల్లో మంత్రి పొన్నం

హైదరాబాద్
గత 10 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను నిర్వీర్యం చేశారని, ఓ సమయంలో ఆర్టీసీ ఉంటుందా అన్న ఆందోళనకర పరిస్థితి ఉండేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల్లోకి వస్తుందని తెలిపారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీ ఉద్యోగుల పైసలు వాడుకున్న పరిస్థితి ఉండేదని, ఇప్పుడు వారికి డబ్బులు చెల్లిస్తున్నాం అని చెప్పారు. ఆర్టీసీలో

-మిగతా 2 లో



## మహాలక్ష్మితో ఆర్టీసికి లాభాల పంట

- ఉచిత ప్రయాణంతో ఆర్టీసికి రూ.6680 కోట్ల ఆదాయం
- 200 కోట్ల ఉచిత ప్రయాణాలపై డిప్యూటి సీఎం వెల్లడి
- మహిళలకు శుభాకాంక్షలు చెప్పిన భట్టి

హైదరాబాద్
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ.6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో మహాలక్ష్మి సంబరాలు చేపట్టింది. ఉచిత బస్సు ప్రయాణాల వేడుకలకు డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా ఆర్టీసీ ఎండీ సజ్జనార్

-మిగతా 2 లో

## ఉపరాష్ట్రపతి ఎన్నికలకు కసరత్తు మొదలుపెట్టిన ఈసీ

- ఈ కసరత్తు పూర్తవగానే ఎన్నికల షెడ్యూల్
- ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఎలక్టోరల్ కాలేజీని సిద్ధం చేయడంలో,ఈసీ బిజీ


న్యూఢిల్లీ,
జగదీప్ ధన్‌కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ కసరత్తు పూర్తవగానే ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించనుంది.ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఎలక్టోరల్ కాలేజీని సిద్ధం చేయడంలో, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించడంలో ఈసీ బిజీ అయిపోయింది. ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి పదవి ఖాళీకాగానే రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తుంది. ఆ మేరకు ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఈసీ కసరత్తు చేస్తోంది.అనారోగ్య కారణాలతో తాను ఉపరాష్ట్రపతి పదవి నుంచి తప్పుకుంటున్నానని

-మిగతా 2 లో

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

### ఇవి మనకు ప్రీ ఫైనల్ ఎలక్షన్లు

- కేసీఆర్ కీలకం కావాలంటే లోకల్ ఫైట్ గెలవాలి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నేతలు
- కండువా కప్పి ఆహ్వానిస్తూ శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం



హైదరాబాద్,
స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీకి మలుపు అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తమ పార్టీ సిద్ధమని కేటీఆర్ చెప్పారు. లోకల్ బాడీ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి ప్రీ ఫైనల్స్ లాంటివన్నారు. ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సన్నద్ధం కావాలని కూడా ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మళ్ళీ కేసీఆర్ కీలకం కావాలంటే.. స్థానిక సంస్థల ఎన్నికలు ముఖ్యమని కేటీఆర్ చెప్పారు. బుధవారం తెలంగాణ భవన్లో కేటీఆర్ పార్టీ శ్రేణులతో భేటీ అయిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. లోకల్ బాడీ ఎన్నికలను ఆషామాషీగా

-మిగతా 2 లో









## హైదరాబాద్‌లో డ్రగ్స్ ముఠా అరెస్ట్

- బేగంబజార్‌లో భారీ డ్రగ్స్ పట్టివేత
- రూ.85 లక్షల విలువైన మత్తు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం

హైదరాబాద్, జూలై 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
హైదరాబాద్ నగరం మరోసారి డ్రగ్స్ ముఠా గుట్టును బయటపెట్టింది. బేగంబజార్ ప్రాంతంలో ఇంటర్‌స్టేట్ మత్తు ముఠా కార్యకలాపాలు సాగిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం అందుకున్న పోలీసులు, నగర నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఆధ్వర్యంలో మెరుపుదాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో రూ.85 లక్షల విలువ చేసే డ్రగ్స్, దేశీయ తుపాకీ, బుల్లెట్లు, సెల్ ఫోన్లు వంటి కీలక ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురు

-మిగతా 2 లో



## మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా..

- ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెస్తున్నారు
- గ్రంథాలయాలను రాజకీయ వేదికలుగా మార్చిన దుర్మార్గ చరిత్ర కాంగ్రెస్ పార్టీది
- ఎన్నికల సమయంలో కాంగ్రెస్ రాజకీయం అంతా లైబ్రరీల చుట్టే
- కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీసిన హరీశ్‌రావు

హైదరాబాద్,
ప్రశ్నిస్తే పగబట్టినట్టుగా అన్నీ వర్గాలపై ఆంక్షలు విధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి నిత్యకృత్యంగా మారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మొన్న యూనివర్సిటీల్లో ఆందోళనలు నిషేధిస్తూ మెమో ఇచ్చారు. నేడు లైబ్రరీల్లో విద్యార్థులపై ఆంక్షలు విధిస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య పాలన అనే ఏడో గ్యారంటీని మరచి ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెస్తున్నారని మండిపడ్డారు.గ్రంథాలయాలను రాజకీయ వేదికలుగా మార్చిన దుర్మార్గ చరిత్ర

-మిగతా 2 లో

## పార్లమెంట్‌లో ఆగని విపక్షాల రగడ

(మొదటి తరువాయి)

ఎస్ఐఆర్ సహా పలు అంశాలపై చర్చ జరపాలంటూ రూల్ 267 కింద ప్రతిపక్షాలు 25 నోటీసులిచ్చాయి. బెంగాలీ వలసకార్మికులపై వివక్ష మరియు దేశంలో పెరుగుతున్న విమాన ప్రమాద ఘటనలు సహా మరికొన్ని అంశాలను లేవనెత్తారు. అయితే ఈ నోటీ-సులను డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రాయ్ తిరస్కరించారు. వెంటనే ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి. శ్రీలంక నావికాదళం భారతీయ జాలర్లను అరెస్ట్ చేసిన అంశాన్ని లేవనెత్తేందుకు డిఎంకె ఎంపి వైకో యత్నించారు. అయినప్పటికీ ప్రభుత్వం మొండిపట్టు-దలతో చర్చకు తిరస్కరించింది. నిరసనల మధ్య ఎగువ సభ గురువారానికి వాయిదా పడింది. లోక్‌సభలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. వెల్‌లోకి దూసుకువెళ్లారు. మొదట చైర్మన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన కొంతసేపటికే సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు- చైర్మన్ ప్రకటించారు. ఎలాంటి చర్చ, కార్యకలాపాలు లేకుండా ఉభయ సభలు గురువారానికి వాయిదా పడ్డాయి.

## పదేళ్లలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారు

(మొదటి తరువాయి)

ఉచిత ప్రయాణంతో పాటు బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసిందన్నారు. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుందని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంజీబీఎస్ బస్టాండ్‌లో ఆర్టీసీ వేడుకలునిర్వహించింది. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ వేడుకలకు మంత్రి పొన్నం హాజరై మాట్లాడారు. 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణం పూర్తయిన సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన 2023 డిసెంబర్ 9న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా శాసన సభ వేదిక మహాలక్ష్మి పథకం ప్రారంభించుకున్నాం. ఇప్పటివరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్నాం. ఈ పథకం విజయవంతం కావడానికి కృషి చేసిన ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లకు అభినందనలు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఎక్కడికి వెళ్లాలన్నా ఉచితంగా వెళ్తున్నారు. ఉద్యోగాలు, షాపింగ్, దేవాలయాలు... ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత ప్రయాణం ఉపయోగించుకుంటున్నారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీని నిర్వీర్యం చేశారు. ఆర్టీసీ ఉంటుందా అని కూడా అనుకునే పరిస్థితి ఉండేది. ఇటీవల 150 బస్సులకి కోటి రూపాయల చెక్కులు కూడా అందజేసాము. గతంలో 45 లక్షల మంది ప్రయాణం చేస్తే ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. 60 శాతం ఉన్న ఆక్యుపెన్సీ ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. ఆర్థిక విధ్వంసం తరువాత ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుంది. ఈరోజు 97 బస్సు డిపోలు, 324 బస్ స్టేషన్లలో 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు 6680 కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు నిర్వహిస్తున్నాం అని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలకు కసరత్తు మొదలుపెట్టిన ఈసీ

(మొదటి తరువాయి)

పేర్కొంటూ జగదీప్ ధన్‌కడ్ ఈ నెల 21న రాత్రి రాష్ట్రపతికి తన రాజీనామా పంపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 22న ఆ రాజీనామాకు ఆమోదం తెలిపారు. అనంతరం కేంద్ర హెూంశాఖకు పంపారు. కేంద్ర హెూంశాఖ ఉపరాష్ట్రపతి రాజీనామాను ఆమోదించిన విషయాన్ని పార్లమెంట్ ఉభయసభలకు సభాధ్యక్షుల ద్వారా తెలియజేసింది.

## హైదరాబాద్‌లో డ్రగ్స్ ముఠా అరెస్ట్



(మొదటి తరువాయి)

ముఠా సభ్యులను అరెస్ట్ చేశారు. నార్కోటిక్ వింగ్ అధికారులు తనిఖీల్లో 100 గ్రాముల 'మీయో మీయో', 286 గ్రాముల కొకైన్, 6 గ్రాముల ఎస్టీపీ పిల్స్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఒక దేశీయ తుపాకీ, ఆరు బుల్లెట్లు, మూడు మొబైల్ ఫోన్లను పట్టుకున్నారు. ఈ గ్యాంగ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు రాజస్థాన్‌కు చెందినవారని, మరో వ్యక్తి స్థానిక డ్రగ్ పెడ్లర్‌గా గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. పట్టుబడిన వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ ఆపరేషన్‌లో కీలకంగా వ్యవహరించిన డిసిపి సుదీంద్ర, ఇన్‌స్పెక్టర్ బాలస్వామి దళం తీరును నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ప్రశంసించారు. మత్తు మాఫియాలపై నిఘా మరింత బలపరచాలని, యువత డ్రగ్స్ బారిన పడకుండా కుటుంబాలు, సమాజం అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగతంగా ఆరోగ్యానికి హానికరమైనదే కాక, సమాజాన్ని సైతం క్షీణింపజేసే విధంగా మారుతుందన్నారు. బేగంబజార్ డ్రగ్స్ కేసు హైదరాబాద్‌లో మత్తు మాఫియా అంతర్జాలం ఎంత విస్తృతమైందో తెలియజేస్తోంది. యువతను ధ్వంసం వైపు లాగుతున్న ఈ దారుణ వ్యసనాన్ని అరికట్టేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరం. అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఇవ్వడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వ యంత్రాంగానికి పౌరుల సహకారం తోడైతే, డ్రగ్స్ వ్యాధిని సమూలంగా నిర్మూలించవచ్చు.

# దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి చేయాలి

(మొదటి తరువాయి)

తెలంగాణకు, బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. గతంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ నేతను తొలగించారు. ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారు. బీసీ అయిన దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎంతో పార్లమెంటరీ అనుభవం ఉన్న నేతగా దత్తాత్రేయకు పేరుందన్నారు. ఆయన సమర్థుడైన నేత అని, తెలంగాణకు చెందిన బిసి నేతగా ఆయనకు అవకాశం ఇవ్వాలని అన్నారు. ఇకపోతే కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత వివరాలను వెల్లడించలేదు. 3.99 శాతం మంది తమకు ఏ కులం లేదని చెప్పారు. స్వతంత్ర నిపుణుల కమిటీ- ఇచ్చిన నివేదిక ప్రకారమే మేం ముందుకెళ్తున్నాం. బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని కుట్ర చేస్తున్నవారే సందేహాలు లేవనెత్తుతున్నారు. కులగణన సర్వే డేటా కావాలంటే ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో ప్రవేశపెడతాం అని సిఎం అన్నారు. మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు. ముస్లింల పేరుతో మరోసారి భావోద్వేగ రాజకీయాలు చేయాలని భాజపా చూస్తోంది. మూడు రైతు వ్యతిరేక చట్టాల విషయంలో ఏం జరిగిందో అందరూ చూశారు. రైతు చట్టాల రద్దు స్ఫూర్తిగా బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదం కోసం పోరాడుతాం అన్నారు. 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50శాతం నిబంధన దాటిపోయింది. దాని విషయంలో అడ్డురాని నిబంధన బీసీల విషయంలో ఎందుకు వస్తోందని సిఎం ప్రశ్నించారు. జగదీప్ ధన్కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ అంశంపై తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. జగదీప్ ధన్కడ్ రాజీనామా బాధాకరమన్నారు. ఉపరాష్ట్రపతి పదవి తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న వెంకయ్య నాయుడును వెనక్కి పంపించారన్నారు. ఎన్డీయే తెలంగాణలో ఉన్న బీసీలకు అన్యాయం చేసిందని.. ఎన్డీఏ దత్తాత్రేయ, బండి సంజయ్‌ల గొంతు కోసిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉపరాష్ట్రపతి పదవి దత్తాత్రేయకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవం నిలబెట్టాలన్నారు. 2029 లో పార్లమెంట్ ఎన్నికలకు ఓబీసీ ఇరిర్వేషన్లు లిట్మస్ టెస్ట్ అవుతాయి. ఓబీసీలకు న్యాయం చెయ్యడానికి బీజేపీ సర్కార్ సిద్ధంగా లేదు. ఏ బిల్లు పంపినా క్లారిఫికేషన్ అడుగుతారు.. రిజర్వేషన్ల బిల్ పై క్లారిటీ- అడిగారు. వాళ్ళు అడిగిన దానికి క్లారిటీ ఇచ్చామని సీఎం తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ వ్యవహరిస్తోన్న తీరుపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో బీజేపీ ద్వంద వైఖరి అవలబిస్తోందని.. అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం తెలిపి.. పార్లమెంట్‌లో అడ్డుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై బిల్లులపై బీజేపీ తెలంగాణ చీఫ్ రామచందర్ రావు వితండవాదం చేస్తున్నారని విమర్శిస్తున్నారు.

# మహాలక్ష్మితో ఆర్టీసికి లాభాల పంట

(మొదటి తరువాయి)

హాజరయ్యారు. ఆర్టీసీ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ- సీఎం భట్టి రాష్ట్ర మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ కార్యక్రమాలు ఏర్పాటు- చేసింది. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9న ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణికులు 6680 కోట్లు- ఆదా చేసుకున్నారు వారికి శుభాకాంక్షలు. మునిగిపోతున్న పడవ ఎందుకు ఎక్కుతారని ఆరోజు అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తరువాత ఇప్పుడు ఆర్టీసీ లాభాల్లోకి వచ్చింది. మునిగిపోతున్న పడవ కాదు లాభాల్లోకి వస్తున్న ప్రభుత్వ సంస్థ. 200 కోట్ల మహిళా ప్రయాణికుల చార్జీలను 6680 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. భవిష్యత్తులో కూడా మీ చార్జీలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. వచ్చిన ఆదాయం ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసే స్థాయికి ఆర్టీసీ ఎదిగింది. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 2400 కొత్త బస్సులు కొనుగోలు చేసిందని డిప్యూటీ- సీఎం భట్టి చెప్పారు. ఆర్టీసీపై రవాణా శాఖ మంత్రి కొత్త విధానాలు ప్రవేశపెట్టారు. ఒకప్పుడు ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 62 శాతం ఉంటే.. ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. మహాలక్ష్మికి ముందు 45 లక్షల మంది ప్రయాణం చేస్తే.. ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యం పెరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలోచన చేశారు. కాలుష్య రహిత నగరంగా మార్చడానికి నగరంలో ఉన్న 2800 బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావాలని ఆర్టీసీ కసరత్తు చేస్తోంది. ఇప్పుడు ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. ఇప్పటికే 3000 ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్డర్ ఇచ్చారు. ఇప్పటికే 11 శాతం ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు వచ్చాయి, దానిని పెంచుకుంటూ పోతున్నారు. మహాలక్ష్మి పథకం విరివిగా ఉపయోగించి 200 కోట్ల ప్రయాణాలు పూర్తి చేసుకొని మీరు అనేక ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకున్నారు, నగరాల్లో పనికి ఉపయోగించుకున్నారు, అవసరాల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్ళారు. మీరు 6680 కోట్ల రూపాయలు మీ కుటు-ంబాలకు అదా చేసుకున్నారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది. ఆర్టీసీలో కేవలం ప్రయాణమే కాదు.. ఆర్టీసీ బస్సులకు యాజమానులను చేశాం. వడ్డీలేని రుణాలు ద్వారా బస్సులు కొనుగోలు చేయించారు. 150 మహిళా సంఘాల ఆర్టీసీ బస్సు యజమానులకు కోటి రూపాయల చెక్కులు ఇటీ-వలే అందించాం. ఇప్పటికే 25 వేల కోట్ల వడ్డీలేని రుణాలు మహిళలకు అందించాం. ఈ 5 ఏళ్లలో లక్ష కోట్లు- మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తాము. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల కోట్ల రూపాయలతో రోడ్ల మరమత్తులు ,అభివృద్ధి చేయడానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నారు. దీని ద్వారా రవాణా మరింత అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ- సీఎం తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

(మొదటి తరువాయి)

తీసుకోవద్దన్న కేటీఆర్.. పోటీచేసే అభ్యర్థులపై స్థానిక బీఆర్ఎస్ నేతలు ఏకాభిప్రాయానికి రావాలన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని, కాంగ్రెస్ కార్యకర్తల్లాగా పనిచేస్తున్న అధికారులంతా అప్పుడు సెట్ రైట్ అవుతారని కెటిఆర్ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రీ ఫైనల్ లాంటివని, కేటీఆర్ టికెట్ ఎవరికి ఇచ్చినా వారిని గెలిపించుకోవాలని పార్టీ క్యాడర్‌కు సూచించారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ వారిని పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి ఎగిరితన్నే దున్నపోతును తెచ్చుకున్నట్టు- అయిందని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని కేటీఆర్ చెప్పారు. ఆరు గ్యారంటీల పేరుతో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇవాళ తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసిందన్నారు. మీసేవ కార్యాలయాల్లో ఇచ్చే రేషన్ కార్డులను జారీచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపెద్ద సభల్లో గప్పాలు కొట్టుకుంటున్నాడని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా గెలువండి. మిమ్మల్ని ఏ అధికారి వేధించడు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఉన్న అంతులేని వ్యతిరేకతను అందిపుచ్చుకోవాలి. అభ్యర్థితో సంబంధం లేకుండా కారు గుర్తుకు ఓటు-వేసే లాగా ప్రజలను చైతన్యపరిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికారాబాద్ నియోజకవర్గం లోని అన్ని మండలాలు, జిల్లా పరిషత్ స్థానం బీఆర్ఎస్‌దే అవుతుంది. సమైక్య పాలనలో తెర్లు అయిన తెలంగాణను బాగు చేయాలన్న లక్ష్యంతో పదేండ్లు అధికారంలో ఉండి దీక్షగా పనిచేశాం. కేసీఆర్ నాయకత్వంలో ఓ తపస్సులాగా తెలంగాణలోని సబ్బండ వర్ణాల సంక్షేమం కోసం పాటు-పడ్డాం. ఆనాడు ప్రజల కోసం పనిచేస్తూ పార్టీ నాయకులను పట్టించుకోకపోవడం వాస్తవం. రేపు అధికారంలోకి వచ్చాక గతంలో చేసిన తప్పును పునరావృతం చేయం. అటు- ప్రభుత్వాన్ని, ఇటు- పార్టీని సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యకర్తలు, నాయకులను కళ్లలో పెట్టు-కుని చూసుకుంటాం' అన్నారు. వికారాబాద్ ప్రజల దశాబ్దాల స్వప్నమైన జిల్లాను ఏర్పాటు- చేసి సరిగా చెప్పుకోలేపోయాం. వికారాబాద్‌కు మెడికల్, నర్సింగ్ కాలేజీ వస్తుందని కలలో కూడా ఎవరూ అనుకోలేదు. కానీ కేసీఆర్ దాన్ని సాకారం చేశారు. పెన్షన్లు 2000 అవుతాయని, రైతుబంధు ఠంచన్‌గా పడుతుందని, రుణమాఫీ అవుతుందని, రైతు బీమా చేస్తారని, బాలింతలకు కేసిఆర్ కిట్ ఇస్తామని ఎవరూ ఊహించలేదు. కానీ అవన్నీ చేసి చూపించాం. అయితే వాటిని సరిగా ప్రజలకు చెప్పుకోలేకపోయాం. ఆడబిడ్డలకు 300 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలను ఇచ్చి ఏదో ఘనకార్యం చేసినట్టు- కాంగ్రెస్ సంబురాలు చేసుకుంటుంది. కానీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆడబిడ్డలకు 3000 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు ఇచ్చారు. కానీ ఏనాడూ దాన్నొక గొప్ప పనిలాగా చెప్పుకోలేదు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ముఖ్యమంత్రితో సహా కాంగ్రెస్ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. కాని అధికారంలో ఉన్న తొమ్మిదేళ్లు 6.5 లక్షల రేషన్ కార్డులను అర్హులకు ఇచ్చాం. ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే 90 వేల కార్డులు ఇచ్చాం. అయితే ఈ పనులు అన్నింటిని ఏవో ఘనకార్యాలుగా మేము ఎన్నడూ భావించలేదు. ప్రజలకు రొటీ-న్‌గా చేసేవే అనుకున్నాం. అయితే మీసేవ సెంటర్‌లో ఇచ్చే రేషన్ కార్డులకు కూడా ప్రస్తుత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపెద్ద సభలు పెట్టి చెప్పుకుంటున్నాడు అని కేటీ-ఆర్ విమర్శించారు. ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసింది. పెన్షన్ తీసుకునే పెద్దమనుషులకు రేవంత్ రెడ్డి 40 వేల రూపాయలు బాకీ ఉన్నాడు. ఆడపిల్లలకు ఐదు లక్షల భరోసా కార్డు, స్కూటీలు, నెలకు 2,500 రూపాయలు ఇస్తా అన్నాడు. కానీ ఏమి చేయలేదు. ప్రస్తుతం తెలంగాణలోని ప్రతీ ఆడబిడ్డకు రేవంత్ రెడ్డి 50 వేల రూపాయలు బాకీ ఉన్నాడు. రాహుల్ గాంధీ ఫోటోతో గ్యారెంటీ- కార్డులు ఇచ్చి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ నాయకులు అరచేతిలో వైకుంఠం చూపించారు.

## మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా..

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ పార్టీది అని హరీశ్‌రావు విమర్శించారు. ఇప్పుడు సుద్దపూస మాటలు, నీతులతో బోర్డులు పెట్టినంత మాత్రాన పాపపరిహారం కాదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ రాజకీయం అంతా లైబ్రరీల చుట్టే జరిగిందని తెలిపారు. రాహుల్ గాంధీని సైతం లైబ్రరీకి తీసుకొచ్చి బూటకపు హామీలు ఇచ్చిన సంగతి మరిచిపోయారా అని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే అవి రాజకీయ వేదికలు కావు, గ్రంథాలయాలు అని గుర్తు వచ్చాయా అని నిలదీశారు. గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర



కాంగ్రెస్ ప్రభుత్వానిది అని హరీశ్‌రావు మండిపడ్డారు.

విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. జాబ్ క్యాలెండర్ ఏమైందని మీ నాయకుడిని విద్యార్థులు నిలదీసినందుకు, ఈరోజు గ్రంథాలయాల్లో నిషేధాజ్ఞలు ఏర్పాటు చేస్తారా అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒక విధంగా, అధికారం పక్షంలోకి రాగానే మరొక విధంగా వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నదని తెలిపారు. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా అని ప్రశ్నించారు.

## తేదీ: 2025 జూలై 24, గురువారం




మాసం - పక్షం
మాసం: ఆషాఢమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
తిథి: అమావాస్య - జూలై 24 రాత్రి 2:29 వరకు (తదుపరి రోజుకు మారుతుంది)
నక్షత్రం
పునర్వసు: జూలై 23 సా. 5:54 వరకు
పుష్య: జూలై 24 సా. 4:43 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: 4:21 - 5:09
అభిజిత్ ముహూర్తం: 11:56 - 12:48
అమృతకాలం: మ. 2:26 - 3:58
అశుభ సమయాలు
రాహుకాలం: 1:59 - 3:35
యమగండం: 5:56 -7:33
దుర్ముహూర్తం: 10:14 - 11:05, 3:22 - 4:14
వర్జ్యం: రా. 12:29-2:02

# కరీంనగర్‌లో బీఎంఎస్ 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**కరీంనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) స్థాపనకు 70 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుప్పుల సురేష్ మాట్లాడుతూ, బీఎంఎస్ దేశంలో అతిపెద్ద కార్మిక సంఘంగా ఎదిగిందని, గత 35 ఏళ్లుగా నంబర్ వన్ ట్రేడ్ యూనియన్‌గా కొనసాగుతోందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ILO, L-20 వేదికలపై బీఎంఎస్ చురుకుగా పాల్గొంటోందని పేర్కొన్నారు. ప్రభుత్వాల మార్పుతో సంబంధం లేకుండా కార్మిక హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తూ, వేతనాల కోడ్ 2019, సామాజిక భద్రత కోడ్ 2020లను స్వాగతించినట్లు తెలిపారు. మిగతా కోడ్‌లపై మార్పులు సూచించినట్లు వివరించారు. రానున్న రోజుల్లో కార్మిక సంక్షేమం లక్ష్యంగా బీఎంఎస్ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, స్ట్రీట్ వెండర్స్ యూనియన్ నాయకులు ఆకుల తిరుపతి, శివరామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 50 పడకల క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మాణం వేగవంతం చేయాలి

- కలెక్టర్



**నాగర్ కర్నూలు, జూలై 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** నాగర్ కర్నూలు జిల్లాలో అత్యవసర వైద్య సేవల కోసం నిర్మిస్తున్న 50 పడకల క్రిటికల్ కేర్ సెంటర్ పనులు వేగంగా సాగుతున్నాయి. బుధవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మెడికల్ కాలేజీ ఆవరణలో ఈ కేంద్రాన్ని సందర్శించి, నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. రూ.23.75 కోట్ల వ్యయంతో అత్యాధునిక వైద్య పరికరాలతో కూడిన ఈ కేంద్ర నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందిస్తున్నాయి. కలెక్టర్ అధికారులను ఉద్దేశించి నిర్మాణ పనులను నాణ్యతతో కూడిన విధంగా అత్యంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అక్టోబర్ నాటికి ఈ కేంద్రం ప్రజలకు వైద్య సేవలందుబాటులోకి రానుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌లో భాగంగా మంజూరైన ఈ కేంద్రం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో చికిత్సల కోసం 50 పడకలను ఏర్పాటు చేయనున్నారు. ఇందులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. పేద ప్రజలకు వైద్యంలో సమర్థతతో కూడిన సేవలు అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణంతో పాటు పరికరాల ఏర్పాటు, మౌలిక వసతుల కల్పన కూడా సమాంతరంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్శనలో కలెక్టర్‌తో పాటు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, డాక్టర్ రోహిత్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా మహాలక్ష్మీ ఉచిత బస్సు..!

- 200 కోట్ల మంది మహాలక్ష్మిలు ప్రయాణం
- కప్పటి పాండురంగారెడ్డి మాజీ గ్రంథాలయ సంస్థ రంగారెడ్డి జిల్లా చైర్మన్
- వారికోసం అయిన ఖర్చు రూ. 6,700 కోట్లు
- నేడు రాష్ట్ర వ్యాప్తంగా 97 డిపోలు 341 బస్ స్టేషన్లలో సంబరాలు



**హైదరాబాద్,జూలై 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ లో.. పాండు రంగారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహాలక్ష్మి పథకంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీలో 200 కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణం చేశారని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పాండురంగా రెడ్డి తెలిపారు. మహిళల ఉచిత ప్రయాణ ఖర్చు రూ.6700 కోట్లని తెలిపారు. విజయ వంతంగా కొనసాగుతున్న మహాలక్ష్మీ పథకం అమలులో భాగంగా నేడు (బుధవారం) రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టిసి డిపోలతోపాటు 341 బస్ స్టేష న్లలో సంబురాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చిందని పాండురంగా రెడ్డి తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేసిన మొట్టమొదటి మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 9 డిసెంబర్ 2023 నుండి విజయవంతంగా అమలవుతుందన్నారు. ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని.. రూ.6700 కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు. ఆర్టీసికి మహిళా ప్రయాణికుల రియంబర్స్మెంట్ ను ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుందన్నారు. సంస్థలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నూతన బస్సుల కొనుగోలు చేస్తూ మహాలక్ష్మి పథకం విజయవంతం కోసం కృషి చేస్తున్న ఆర్టీసి డ్రైవర్లు, కండక్టర్లని, శ్రామికులని, ఇతర సిబ్బందిని, అధికారులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ అభి నందించారనీ పాండురంగా రెడ్డి గుర్తు చేశారు. సంస్థ పరిరక్షణ, ప్రయాణికుల భద్రత, ఉద్యోగుల సంక్షేమం ప్రథమ కర్తవ్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం ద్వారా మహిళా సాధికారత దిశగా అడుగులు వడుతున్నాయని.. దూర ప్రాంత ప్రజలు కూడా నిత్యం నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తూ ఆర్టీసీ వృద్ధి సాధించడం అభినందనీయమన్నారు. ప్రతి మహిళా నెలకు సమారుగా నాలగు నుండి పదివేల రూపాయల వరకు ఉచిత ప్రయాణం ద్వారా ఆదా చేసుకుంటూన్నారని పాండురంగా రెడ్డి తెలిపారు. ప్రయాణాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్సు డిపోలు, 341 బస్ స్టేషన్లలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా ఆర్టీసీ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ పిలుపునిచ్చినట్టు తెలిపారు. అందులో భాగంగా బస్ స్టేషన్లు, డిపోలు మొదలైన వాటిలో బ్యానర్ల ప్రదర్శన చేయాలని.. అన్ని డిపోల్లో ముఖ్యమైన బస్ స్టేషన్లలో సమావేశాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సంబురాల కార్యక్రమాల్లో స్థానిక ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమావేశానికి ఆహ్వానించాలని.. మహిళా ప్రయాణీకులతోపాటు ప్రయాణికుల ప్రసంగాలను ఏర్పాటు చేయడం కూరగాయల విక్రేతలు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పాఠశాల, కళాశాల విద్యార్థులు, వ్యాపార మహిళలు, పట్టణ ఆసుపత్రులకు మెరుగైన చికిత్స కోసం వెళ్లే మహిళలు, యాత్రికులు వంటి వివిధ వర్గాలకు చెందిన వారు తమ ప్రసంగాలలో తమ ప్రయాణ అనుభవాలను పంచుకోవాలన్నారు. డిపోలు, ముఖ్యమైన బస్ స్టేషన్లలో మహిళా ప్రయాణికులను శాలువా, బహుమతితో సత్కరించనున్నట్టు తెలిపారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై పాఠశాల, కళాశాల విద్యార్థులకు వ్యాస రచన, రంగోలి, చిత్రలేఖనం పోటీలను నిర్వహించాలన్నారు. పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, పెన్ సెట్లు మొదలైన బహుమతులతో 5 మంది బహుమతి గ్రహీతలను సత్కరించాలని సూచించారు. పథకం విజయవంతానికి దోహదపడిన ప్రతి డిపోలోని 5 మంది ఉత్తమ డ్రైవర్లు, 5 మంది ఉత్తమ కండక్టర్లతో పాటు ట్రాఫిక్ గైడ్లు, భద్రతా సిబ్బందిని సత్కరించాలని అధికారులను మంత్రి గారు ఆదేశించారు. 18 నెలల ప్రజా పాలనలో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటిందని.. ఆడబిడ్డల ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా కొనసాగుతుండటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ పథకంలో లబ్దిదారులైన ప్రతి ఆడబిడ్డకు నా అభినందనలు.. ఈ పథకాన్ని.. దిగ్విజయంగా అమలు చేయడంలో.. భాగస్వాములైన.. ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది, యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# అంతగిరి కుమార్ జ్ఞాపకార్థం కరీంనగర్‌లో అన్నదానం



**కరీంనగర్, జూలై 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తెలంగాణ తొలి రేటెడ్ అంతర్జాతీయ చదరంగం క్రీడాకారుడు, సీనియర్ కోచ్ అంతగిరి కుమార్ జ్ఞాపకార్థంగా బుధవారం కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ, చదరంగం మిత్రబృందం సంయుక్తంగా ఈ సేవా కార్యక్రమానికి పర్యవేక్షణ చేశారు. అంతగిరి కుమార్ చేసిన కృషి, ఇచ్చిన మార్గదర్శనం ఎంతో మంది చదరంగం క్రీడాకారులకు మేలు చేసినదని, ఆయన రాని లోటు పూరింపలేనిదిగా నిర్వాహకులు విచారం వ్యక్తం చేశారు. మంచి కోచ్‌ను కోల్పోవడం చదరంగ రంగానికి తీరని నష్టం అని అన్నారు. ఆయన సేవలను స్మరించుకోవడం పరమ గౌరవంగా భావిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో భరోసా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు, చదరంగం మిత్రులు కంకటి అనూప్ కుమార్, కేశెట్టి జగన్, కొండ శ్రీనివాస్, తాటిపల్లి సతీష్ బాబు, క్రీడాకారులు విశాల్, విశ్వత్రామ్ నివాళి అర్పించారు.

# బొక్క మన్మోహన్ రెడ్డి ఘనంగా నివాళులు



**ఇబ్రహింపట్నం,జూలై 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఇంజాపూర్ మాజీ సర్పంచ్ , తుర్కయంజాల్ సహకార సంఘం మాజీ చైర్మన్ ,హయత్ నగర్ మాజీ వైస్ ఎంపిపి , రాష్ట్ర ఉత్తమ రైతు అవార్డు గ్రహీత బొక్క మన్మోహన్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటి) ఆయన తో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన కమీషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్, జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆకస్మికంగా మహిళా పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీలత పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. కమీషనర్ షీ టీం, భరోసా సెంటర్, భూమిక సేవలపై సమీక్ష నిర్వహించారు. సీసీటీఎన్ఎస్, రికార్డు నిర్వహణ వంటి అంశాలపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. నూతన కానిస్టేబుళ్లకు విధులపై అవగాహన కల్పించాలని సూచించారు. స్టేషన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన కమీషనర్, ఇన్‌స్పెక్టర్ శ్రీలత మరియు సిబ్బందిని అభినందించారు.

# గోదావరిఖనిలో బాల గంగాధర్ తిలక్ జయంతి వేడుకలు



**గోదావరిఖని, జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తిలక్ నగర్ డౌన్‌లో విశ్వహిందూ పరిషత్ నగర శాఖ ఆధ్వర్యంలో బాల గంగాధర్ తిలక్ జయంతి ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన అయోధ్య రవీందర్, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలో మాతృశక్తి, దుర్గా వాహిని, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, హిందూ బంధువులు పాల్గొన్నారు. తిలక్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఆయన సేవలను స్మరించుకుంటూ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి .

# గోదావరిఖనిలో బీఎంఎస్ ఆవిర్భావ దినోత్సవం



**గోదావరిఖని, జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆర్జీ III ఏరియాలో బిఎంఎస్ 70వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పొన్నమనేని వేణుగోపాల్ జెండా ఆవిష్కరించి, కార్మిక సంక్షేమం కోసం నిరంతర పోరాటం చేస్తున్న బిఎంఎస్ విశిష్టతను వివరించారు. కోటి 21 లక్షల 579 మంది సభ్యులతో దేశంలో అతిపెద్ద కార్మిక సంఘంగా బిఎంఎస్ ఎదిగిందని తెలిపారు. కార్యక్రమంలో రౌతు రమేష్, మద్రి సంతోష్, విద్యాసాగర్, జానీ పాషా, కందుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉండండి ప్రమాదాలను నివారించండి.

❒ భారీ వర్షసూచనతో ప్రజలకు కిచ్చెన్న పలు సూచనలు.



**మహేశ్వరం జూలై 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ప్రజల అప్రమత్తతే ప్రమాదాల నివారణకు ఆయుధమన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మరో రెండ్రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున్న ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని.. అవసరమైతేనే ఇళ్లలోంచి బయటకు రావాలని విజ్ఞప్తి చేశారు కేఎల్ఆర్.ఎన్డీఆర్ఎఫ్, హైడ్రా, మున్సిపల్, పోలీస్ శాఖలు నిరంతరం వాతావరణశాఖ సూచనలు పాటిస్తూ... ముంపు ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉన్నారని... అత్యవసర పరిస్థితుల్లో వారి సేవలు వినియోగించుకోవాలని రంగారెడ్డి జిల్లా ప్రజలకు సూచించారు.మహేశ్వరం నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాలకు కొన్ని కాలనీలు జలమయం అయ్యే సూచనలు ఉన్నాయని... అందువల్ల కాంగ్రెస్ శ్రేణులు వాన బాధితులకు అండగా ఉండాలని లక్ష్మారెడ్డి కోరారు. అధికారులతో నిరంతరం వర్ష ప్రభావంపై ఫోన్లో మాట్లాడారు. ముఖ్యంగా చిన్నారులు విద్యుత్ స్తంభాల దగ్గరకు వెళ్లకుండా తల్లిదండ్రులు చూడాలి.నిత్యవసరాల కొరత, వృద్ధులకు మందుల కొరత లేకుండా కుటుంబ సభ్యులు సహకరించాలని కిచ్చెన్న సూచించారు.పంట నష్టపోయిన రైతులకు... తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈదురు గాలులు, మెరుపులతో కూడిన వర్షాలకు బయపడకుండా జాగ్రత్తగా ఉండాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు.

# హై స్పీడ్ లో ఉచిత బస్సు..!

❒ 200 కోట్ల మంది మహాలక్ష్మిలు ప్రయాణం
❒ వారికోసం అయిన ఖర్చు రూ. 6,700 కోట్లు
❒ నేడు రాష్ట్ర వ్యాప్తంగా 97 డిపోలు 341 బస్ స్టేషన్లలో సంబరాలు
❒ మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్



**మహేశ్వరం జులై 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో.. నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహాలక్ష్మి పథకంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీలో 200 కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణం చేశారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ తెలిపారు. మహిళల ఉచిత ప్రయాణ ఖర్చు రూ.6700 కోట్లని తెలిపారు. విజయ వంతంగా కొనసాగుతున్న మహాలక్ష్మీ పథకం అమలులో భాగంగా నేడు (బుధవారం) రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టిసి డిపోలతోపాటు 341 బస్ స్టేషన్లలో సంబురాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చినట్టు సమత ప్రకాష్ తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేసిన మొట్టమొదటి మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 9 డిసెంబర్ 2023 నుండి విజయవంతంగా అమలవుతుందన్నారు. ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని.. రూ.6700 కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు. ఆర్టీసికి మహిళా ప్రయాణికుల రియంబర్స్మెంట్ ను ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుందన్నారు. సంస్థలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నూతన బస్సుల కొనుగోలు చేస్తూ మహాలక్ష్మి పథకం విజయవంతం కోసం కృషి చేస్తున్న ఆర్టీసి డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామిక్ లు, ఇతర సిబ్బంది, అధికారులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారనీ సమత ప్రకాష్ గుర్తు చేశారు. సంస్థ పరిరక్షణ, ప్రయాణికుల భద్రత, ఉద్యోగుల సంక్షేమం ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్నామని ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం ద్వారా మహిళా సాధికారత దిశగా అడుగులు వడుతున్నాయని.. దూర ప్రాంత ప్రజలు కూడా నిత్యం నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తూ ఆర్టీసీ వృద్ధి సాధించడం అభినందనీయమన్నారు. ప్రతి మహిళా నెలకు రూ. 45 వేల వరకు ఉచిత ప్రయాణం ద్వారా ఆదా చేసుకుంటూన్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రయాణం పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్సు డిపోలు, 341 బస్ స్టేషన్లలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా ఆర్టీసీ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ పిలుపునిచ్చినట్టు తెలిపారు. అందులో భాగంగా బస్ స్టేషన్లు, డిపోలు మొదలైన వాటిలో బ్యానర్ల ప్రదర్శన చేయాలని.. అన్ని డిపోల్లో ముఖ్యమైన బస్ స్టేషన్లలో సమావేశాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. .. మహిళా ప్రయాణీకులతోపాటు ప్రయాణికుల ప్రసంగాలను ఏర్పాటు చేయడం కూరగాయల విక్రేతలు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పాఠశాల, కళాశాల విద్యార్థులు, వ్యాపార మహిళలు, పట్టణ ఆసుపత్రులకు మెరుగైన చికిత్స కోసం వెళ్లే మహిళలు, యాత్రికులు వంటి వివిధ వర్గాలకు చెందిన తమ ప్రసంగాలలో తమ ప్రయాణ అనుభవాలను పంచుకోవాలన్నారు. డిపోలు, ముఖ్యమైన బస్ స్టేషన్లలో మహిళా ప్రయాణికులను శాలువా, బహుమతితో సత్కరించనున్నట్టు తెలిపారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై పాఠశాల, కళాశాల విద్యార్థులకు వ్యాస రచన, రంగోలి, చిత్రలేఖనం పోటీలను నిర్వహించాలన్నారు. పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, పెన్ సెట్లు మొదలైన బహుమతులతో 5 మంది బహుమతి గ్రహీతలను సత్కరించాలని సూచించారు. పథకం విజయవంతానికి దోహదపడిన ప్రతి డిపోలోని 5 మంది ఉత్తమ డ్రైవర్లు, 5 మంది ఉత్తమ కండక్టర్లతో పాటు ట్రాఫిక్ గైడ్లు, భద్రతా సిబ్బందిని సత్కరించాలని అధికారులను ఆదేశించారు. 18 నెలల ప్రజా పాలనలో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటిందని.. ఆడబిడ్డల ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా కొనసాగుతుండటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ పథకంలో లబ్దిదారులైన ప్రతి ఆడబిడ్డకు నా అభినందనలు.. ఈ పథకాన్ని.. దిగ్విజయంగా అమలు చేయడంలో.. భాగస్వాములైన.. ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది, యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు అంటూ మహేశ్వరం ఆర్టీసీ బస్టాండ్ లో కూడా సంబరాలు ఏర్పాటు కార్యక్రమానికి హాజరవుతానని మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ తెలియజేశారు

## మా గ్రామానికి బస్సు నడపండి.



**కొండపాక, జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామం నుండి అనేకమంది విద్యార్థులు పై చదువుల కొరకు సిద్దిపేటకు వెళ్లాల్సి ఉంటుంది. సరైన సమయానికి బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని గ్రామానికి చెందిన కోరెళ్ళ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బస్సు సౌకర్యం కల్పించాలని బుదవారం సిద్దిపేట డిపో మేనేజర్ ను కలిసి విద్యార్థుల సమస్యపై వినతి పత్రం అందజేయడం జరిగింది. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలూరి నరేందర్ రెడ్డి, కాశిరెడ్డి మహిపాల్ రెడ్డి, సింగోజి బ్రహ్మం, కనకయ్య యాదవ్, మాజీ సర్పంచ్ మల్లమారి రవీందర్, సుభాష్ చారి మరియు యువకులు పాల్గొన్నారు.

## నూతన బస్సు ప్రారంభం




**గజ్వేల్, జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)** గజ్వేల్ నియోజకవర్గంలోని నెంటూర్ గ్రామం నుండి జె.బి.ఎస్ వరకు బుదవారం నూతన బస్సు ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఎరువులు సకాలంలో రైతులకు అందించాలి.




**మనోహరాబాద్, జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని ఎరువుల దుకాణాలపై బుదవారం వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ మరియు పోలీసు శాఖ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో అధికారులు ఎరువుల దుకాణాలను పరిశీలించగా ఎలాంటి అవకతవకలు లేవని అదేవిధంగా ఈ తనిఖీలు ఎరువుల సరఫరాలో పారదర్శకత కోసం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు దుకాణాల యజమానులకు ఎరువుల కొరత లేకుండా చూడాలని, రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని తెలియజేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని దుకాణాల యజమానులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్, ఏఈఓ నరేందర్ గౌడ్, సీనియర్ అసిస్టెంట్ సుజాత పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు సేఫ్టీ కిట్ల పంపిణీ



**ఆల్విన్ కాలనీ, జూలై 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ప్రతిరోజూ ఎండనక వాననక తక్షణ సేవలందించే పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం అందించిన శానిటేషన్ సేఫ్టీ కిట్లను ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ, పరిశుభ్రత కొరకు శ్రమించే కార్మికులకు అవసరమైన రక్షణా సాధనాలను అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. కార్మికులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని, అందువల్ల ప్రభుత్వం అందించిన కిట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా చెత్త రోడ్లపై వేయకుండా పరిశుభ్రత నిర్వహణలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, ఎస్.ఎఫ్.ఏ వెంకట్ రెడ్డి, పలువురు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## కార్మికుడికి న్యాయం సాధించిన బిఆర్‌టియు నాయకుడు



**గాంధీనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలోని "ప్రేరనీ ఇండస్ట్రీస్" లో పనిచేస్తున్న కార్మికుడు రంజన్ కుమార్ కు విధిలో ఉన్నపుడు గాయమవగా, కంపెనీ యాజమాన్యం చికిత్స అనంతరం నిర్లక్ష్యంగా వ్యవహరించింది.ఈ ఘటనపై స్పందించిన బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గారు, యాజమాన్యంతో చర్చించి కార్మికుడికి 1.40 లక్షల నష్టపరిహారం ఇప్పించారు. "నాకు న్యాయం చేసిన రవికి ప్రత్యేక కృతజ్ఞతలు," అని రంజన్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థల ఫీజు నియంత్రణ చట్టం తేవాలి

❒ ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు రామార్జున్




**కల్వకుర్తి, జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** వామపక్షాల విద్యా సంస్థల బంద్ సందర్భంగా కల్వకుర్తి లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కల్వకుర్తి లోని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు బంద్ నిర్వహించారు. బంద్ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు రామార్జున్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేసి పెండింగ్ మెస్ ఛార్జీలు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని ఖాళీగా ఉన్న టీచర్స్, ఎంఈఓ, డిఈఓ ,లెక్చరర్, ప్రిన్సిపల్ పోస్టులను భర్తీ చేయాలని మరియు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజు నియంత్రణ చట్టం తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 రద్దుచేసి అమలు చేయకుండా తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేయాలని మరియు విద్యాశాఖ మంత్రిని నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జమాలుద్దీన్ మరియు వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## యు.ఎస్.పి.సి ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్మెట్ డిప్యూటీ తహాశీల్దార్ కు మెమోరండం ....



**అబ్దుల్లాపూర్మెట్, జూలై 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యారంగ పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మూడు దశల పోరాటంలో భాగంగా బుధవారం రంగారెడ్డి జిల్లా యు.ఎస్.పి.సి అబ్దుల్లాపూర్మెట్ మండల కమిటీ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్మెట్ మండల డిప్యూటీ తహశీల్దార్ కు మెమోరండం సమర్పించడమైనది. ఈ కార్యక్రమంలో యుఎస్ పిసి జిల్లా నాయకులు టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బింగి రాములయ్య, అబ్దుల్లాపూర్ మెట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహిపాల్ కరంటోత్, కె.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీకి కొత్త ఊపునిచ్చిన షాద్‌నగర్

- 53 కొత్త బస్సులతో సేవా విస్తరణ
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్, జూలై 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
షాద్‌నగర్ ఆర్టీసీ డిపోలో సంబరాల వేళ, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కార్మికులకు సోదరుడిలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అసెంబ్లీలో వారి సమస్యలు చర్చిస్తానన్నారు. నియోజకవర్గంలో 53 కొత్త బస్సులు అందుబాటులోకి తీసుకురావడం, 1.62 కోట్ల మంది ప్రయాణికులతో ?7.43 కోట్ల ఆదాయం నమోదు కావడం విశేషమన్నారు.ప్రతి గ్రామానికి బస్సు నడవాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికులు దిగజారిన జీవితాన్ని చవిచూశారని విమర్శించారు. మహిళా సాధికారికతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. 'ఇందిరా మహిళా శక్తి' వంటి పథకాలతో భవిష్యత్తు మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.వేడుకల్లో విద్యార్థులకు బహుమతులు, మహిళలకు శాలువాలతో సన్మానం నిర్వహించారు. పలువురు స్థానిక నేతలు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తపాలా శాఖకు ఐ.టి 2.0 కొత్త ఊపిరి

- షాద్‌నగర్ ఉప తపాలా కార్యాలయంలో ఆధునిక సేవల ఆవిష్కరణ

**షాద్‌నగర్, జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్‌నగర్ ఉప తపాలా కార్యాలయంలో ఐ.టి 2.0 ఆధునిక సాంకేతిక సేవల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇన్స్పెక్టర్ పోస్ట్స్ చల్లా రవి కుమార్ మాట్లాడుతూ, తపాలా శాఖ ప్రైవేట్ కొరియర్, బ్యాంకింగ్ సంస్థలకంటే మెరుగైన సేవలు అందించేందుకు ఆఇటీ 2.0 పరిజ్ఞానం ద్వారా కొత్త దశలోకి అడుగుపెడుతోందన్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బ్రాంచ్, సబ్, ప్రధాన తపాలా కార్యాలయాల్లో ఈ సాంకేతికత అందుబాటులోకి తీసుకురాగా, తపాలా సిబ్బందికి శిక్షణ తరగతులు కూడా నిర్వహించారు. నేటి నుంచే ఉత్తరాలు, పార్సిల్లు, వీపీపీ, సీవోడీ తదితర పంపిణీ సేవలు మరింత వేగంగా జరిగేలా ఏర్పాట్లు పూర్తయ్యాయి.బ్యాంకింగ్, బీమా రంగాల్లో డిజిటల్ బలోపేతానికి తపాలాశాఖ దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. జీవిత బీమా, గ్రామీణ బీమా, ఐపిపిబి సేవలు, సుకన్య సమృద్ధి యోజన పథకాలతో పాటు 2 లక్షల మందికి ఆసరా పింఛన్లు, 2.50 లక్షల ఉపాధికూలీలకు బయోమెట్రిక్ చెల్లింపులు జరుగుతున్నాయని వివరించారు.ఈ కార్యక్రమంలో పోస్ట్మాస్టర్ డీఏ. ఈశ్వర్, పోస్టల్ అసిస్టెంట్ మౌనిక చౌహన్, పోస్టుమెన్ అభిషేక్, విక్రమ్ రెడ్డి, డాక్ సేవకులు శ్రీధర్ హారతి, మొగులోజి, అలాగే ఏజెంట్స్ శివ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపల్లిలో సంప్రదాయ బోనాల వేడుకలు



**రామడుగు, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల వెంకట్రావుపల్లిలో బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఘనతతో సాగిన కార్యక్రమంలో విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పూలబోనాలు ఎత్తడంతో పాఠశాల చైతన్యవంతంగా మారింది.వేడుకల సందర్భంగా ఆషాడ మాసంలోని బోనాల ప్రాధాన్యతను పిల్లలకు వివరించారు. సంప్రదాయాన్ని ప్రాతిపదికగా తీసుకుని విద్యార్థుల్లో సాంస్కృతిక చైతన్యం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా శ్రమించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్, చాకుంట ప్రధానోపాధ్యాయులు తిరుమల్, ఉపాధ్యాయులు రామ్ రెడ్డి, శ్రీమతి శ్యామదత్తు, జ్యోతిర్మయి, కరుణాకర్ సార్, గీతా మేడం, శ్రీలత మేడం, దేవి శెట్టి, ఆంజనేయులు, రవీందర్ సార్ పాల్గొన్నారు. అంతేకాక, అంగన్వాడీ టీచర్లు కూడా ఉత్సవాన్ని మరింత ఉత్సాహంగా నిర్వహించారు.

## భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి: ప్రణవ్



**హుజురాబాద్, జూలై 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మూడు రోజుల భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ సూచించారు. ఎంపీడీవోలు, కమిషనర్లతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.


# పర్యావరణ పరిరక్షణ సమితి యొక్క లక్ష్యాలు మరియు మిషన్

- లక్ష్యం

సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనవాతావరణం కోసంపర్యావరణాన్ని రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు పెంపుకు కృషి చేయడం.

పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness

మిషన్
- శాస్త్రీయ పద్ధతుల్లో పర్యావరణ పరిరక్షణ
- గాలి, నీరు, నేలపై కాలుష్య నివారణ
- విద్య, సాంకేతికతతో ప్రజల్లో అవగాహన
- యువతకు పది వేల ఉద్యోగ అవకాశాలు
- అభివృద్ధి -పర్యావరణాన్ని సమతుల్యంగా ముందుకు నడిపించడం
- మాదకద్రవ్యాల రహిత భారత దేశ ఆవిష్కరణ
- భారతీయ సాంప్రదాయాల విస్తృత ప్రచారం


## ఆర్టీసీ లో 200 కోట్లు దాటిన ఉచిత ప్రయాణాలు

– ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట, జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ ఆర్టీసీ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అచ్చంపేట ఆర్టీసీ డిపో వద్ద సంబరాల కార్యక్రమంలో MLA డా చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ సంస్థ ,సిబ్బంది అధికారులకు అభినందనలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలందరికీ ఉచిత రవాణా సౌకర్యం మరో మైలురాయిని అధిగమించింది .ఎన్నికల హామీలు భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకంలో మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టడం జరిగింది.. ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లో రికార్డు స్థాయిలో 200 కోట్ల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం జరిగింది అని అన్నారు ఆర్టీసీ ఉచిత ప్రయాణాల సంబరాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం, అధికారులు కార్మికులు సిబ్బంది ప్రయాణికులు ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

## యాచారం మండల టిడిపి నూతన అధ్యక్షులుగా గౌర నరసింహా ఎన్నిక



**యాచారం,జూలై 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాచారం మండల తెలుగుదేశం పార్టీ నాయకుల మరియు కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం యాచారం మండలం కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి అసెంబ్లీ మరియు ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు గుమ్మడి అంజి రెడ్డి హాజరై యాచారం మండల తెలుగు దేశం పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.
యాచారం మండల టిడిపి నూతన అధ్యక్షులుగా గౌర నరసింహ ఉపాధ్యక్షులుగా నక్క వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సపవత్ అర్జున్ నాయక్ మరియు(పీఎస్టీ) కార్యవర్గం ఎన్నుకున్నట్టు గుమ్మడి అంజి రెడ్డి తెలిపారు.ఈ సంధ్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేసే పార్టీ అని కొనియాడారు. కార్యకర్తలలో నమ్మకం, ధైర్యం, భరోసా కల్పించాలన్నారు. గ్రామంలోని కార్యకర్తలకు ఇబ్బందులు ఎదురైతే గ్రామస్థాయి నాయకులు, మండల కమిటీ వెంటనే స్పందించి నియోజకవర్గ స్థాయి నాయకులకు తెలియజేయాలన్నారు. వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పార్టీని తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలన్నారు. నూతన అధ్యక్షులు మాట్లాడుతూ కార్యకర్తలకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి, పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని చెప్పారు.యాచారం మండల టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శిగా నాల నరసింహ గుప్త, నర్రే యాదగిరి, కార్యదర్శులు కొమ్మ యాదయ్య, గోట్ట రవీందర్, దేవరకొండ యాదయ్య,కోశాధికారి ఇంజమల్ల దాసు గారాలు ఎన్నికయ్యారు. అలాగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చింతకింది చక్రపాణి, జక్కా రామ్ రెడ్డి, వంగల కృష్ణ, మెట్టు దామోదర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాచారం మండల టిడిపి నాయకులు కొల్లోజు వీరాచారి, కొంగర వెంకటరెడ్డి,రామిడి హర్షవర్ధన్ రెడ్డి,దండు సుధాకర్ గౌడ్, పగడాల ఆనంద్ యాదవ్, బోధనపెల్లి బుచ్చిరెడ్డి,కొంగల్ల సురేందర్ రెడ్డి,గోరిగ బీరప్ప,కొంగర జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ పూరిస్తాయి కమిటీ ఎన్నిక



**షాద్ నగర్, జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ లో ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా జిల్లెల్ల రమేష్ ని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం తను మాట్లాడుతూ జిల్లాలో మార్షల్ ఆర్ట్స్ కు సంబంధించి అన్ని కార్యక్రమాలను ముందుండి విజయవంతం చేస్తానని తెలిపారు. అలాగే నామీద నమ్మకముండి అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కమిటీ మెంబర్స్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు పూర్తిస్థాయి కమిటీగా ఉపాధ్యక్షులు గా శివకృష్ణ గౌడ్, కార్యదర్శి షేక్ హాజీ, కోశాధికారి సాయినాథ్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ బాలరాజు, టోర్నమెంట్ హెడ్ అడ్వైజర్లు నరసింహా, నందు, కమిటీ ఇంచార్జ్ లు కే వెంకటేష్, మల్లేష్, లింగం, కమిటీ మెంబర్స్ రాములు, బాలు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ మండల్ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాలలో పాల్గొన్న శ్రీరాములు అందెల




**శంషాబాద్,జూలై 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల్ బిజెపి అధ్యక్షుడు మల్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా నిర్వహించినటువంటి కార్యశాలలో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రబారి పాపారావు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల బిజెపి కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ హాజరై స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, మండల మాజీ ప్రజా ప్రతినిధులకు, మండల నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, మండల స్థానిక సంస్థల ఎన్నికల ప్రబారి నర్లగూడెం మల్లారెడ్డి బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# పోలీసుల చొరవతో తిరిగి లభించిన సెల్‌ఫోన్‌లు



**మనోహరాబాద్, జూలై 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలో గతంలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను బుధవారం యజమానులకు తిరిగి అందజేశారు. పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా, సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో సెల్‌ఫోన్‌లను గుర్తించి వాటిని యజమానులకు అప్పగించినట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు. మొత్తం 8 సెల్‌ఫోన్‌లు వారి అసలయిన యజమానుల చెంతకు చేరినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పోగొట్టుకున్న మొబైల్‌లను గుర్తించేందుకు టెక్నాలజీ అనేక అవకాశాలను అందిస్తోంది. మేము సీఈఐఆర్ పోర్టల్‌ను వినియోగించి ఐఎంఈఐ నెంబరు ఆధారంగా సెల్‌ఫోన్‌లను గుర్తించి వాటిని యజమానులకు అందించగలిగాం" అని తెలిపారు. సెల్‌ఫోన్ పోతే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, తద్వారా ట్రేస్ చేసే ప్రక్రియ సులభతరంగా జరుగుతుందని సూచించారు. సెల్‌ఫోన్‌లను తిరిగి పొందిన బాధితులు పోలీసు వ్యవస్థపై కృతజ్ఞతలు తెలిపారు. తమకు విలువైన ఫోన్లు తిరిగి లభించడంతో గౌరవంగా మరియు సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం



**మాడుగుల, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బంద్ మాడుగుల మండల కేంద్రంలో విజయవంతంగా కొనసాగింది. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కురిమిద్ద శివ నేతృత్వంలో విద్యార్థులు బంద్‌కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, హెడ్మాస్టర్లు, ఎంఈఓ, డీఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. నూతన విద్యా విధానాన్ని రద్దు చేసి, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి" అని డిమాండ్ చేశారు. బంద్ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బడక శివకుమార్, రోహిత్, కిరణ్, వెంకన్న, వంశీ, భాష, సత్యం తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎచ్ఎఎల్ కాలనీలో నూతన బస్ స్టాప్ ప్రారంభం



**గాజులరామారం, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎచ్ఎఎల్ కాలనీలో కీశే దుందుముల్ల రాధమ్మ, లక్ష్మి నారాయణ రెడ్డి, వెంకటరంగా రెడ్డిల స్మరణార్థంగా దుందుముల్ల ఇంద్రసేనారెడ్డి స్వయంగా నిర్మించిన బస్ స్టాప్‌ను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు సేవలందించేందుకు నిర్మించిన బస్ స్టాప్‌ను అభినందిస్తూ ఇంద్రసేనారెడ్డిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, చిత్తరమ్మ ఆలయ చైర్మన్ కూన అంత్తయ్య గౌడ్, పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# బీజేపీలోకి నేతల చేరిక

- కాంగ్రెస్‌పై విమర్శలు



**పెద్దపల్లి, జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీసీ రిజర్వేషన్ల కపట నాటకం వల్ల ప్రజల్లో వ్యతిరేకత నెలకొందని బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి విమర్శించారు. పెద్దకల్వకు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు బీజేపీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక చర్యలతో నూకలు చెల్లించుకున్నదని, స్థానిక ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమని గుజ్జుల తెలిపారు.

# యాచారం మేడిపల్లి-తుక్కుగూడ బస్సు పున:ప్రారంభం




**యాచారం,జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
యాచారం ,కందుకూర్ మండల ప్రజలకు అందుబాటులోకి వచ్చిన మహేశ్వరం డిపోకు చెందిన యాచారం తుక్కుగూడ ఆర్టీసీ బస్సు .ఈ బస్సు తాటిపర్తి నైట్ హాల్ట్ చేసి ఉదయం 4 నాలుగు గంటలకి చార్మినార్ పోతుంది, చార్మినార్ నుండి 5 :45 నిమిషాలకు బయలుదేరి తుక్కుగూడ కందుకూరు మిరా?న్పేట యాచారం చేరుతుంది యాచారం నుంచి 7:40 నిమిషాలకు మేడిపల్లి నుంచి తాడిపర్తి , మిర్ ఖాన్ పేట , బేకర్ కంచ వివిధ గ్రామాల నుండి కందుకూరు తుక్కుగూడ మహేశ్వరం డిపోకు చేరుతుంది. 410 సర్వీస్ మహేశ్వరం డిపో బస్సు పున: ప్రారంభం చేసిన డిపో మేనేజర్ కి ధన్యవాదాలు తెలిపారు పీఆర్జీ ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ గుప్త. ఈ సంధ్బంగా మాట్లాడుతూ మహేశ్వరం డిపో మేనేజర్ కి పలుమార్లు ఫోన్ ద్వారా యాచారం మేడిపల్లి మహేశ్వరం బస్సు పున: ప్రారంభం చేయాలని కోరడంతో బస్సు పున: ప్రారంభం చేయడం జరిగింది అని పిఆర్జి ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరి రవీందర్ గుప్తా తెలిపారు . ఈ బస్సును ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యం



**ఆమనగల్లు, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ హౌసింగ్ పథకంలో స్థానిక అధికారుల అలసత్వం, నిబంధనలపై స్పష్టత లేకపోవడం లబ్దిదారులకు తీవ్ర అసౌకర్యాలను కలిగిస్తోంది. ప్రభుత్వం 60 గజాల పరిధిలో బేస్మెంట్ వరకు ఇంటి నిర్మాణం చేయవచ్చని స్పష్టం చేసినా, అధికారులు మాత్రం పిల్లర్ల మధ్య 400-600 చదరపు అడుగుల నిర్మాణం ఉంటేనే నిధులు మంజూరు చేస్తామని పేర్కొంటున్నారు. 56 గజాల స్థలంలో బేస్మెంట్ వరకు నిర్మాణం పూర్తిచేసిన లబ్దిదారుడి ఇంటిని హౌసింగ్ ఏఈ పరిశీలించినా, నిధుల విషయంలో డీఈ నిర్ణయం అవసరమని తెలియజేశారు. పలుమార్లు సంబంధిత అధికారులను సంప్రదించినా స్పందన లేకుండా ఉంది. జిల్లా కలెక్టర్ వద్ద ఫిర్యాదు చేసినప్పటికీ తగిన చర్యలు కనిపించలేదు. నిబంధనలు, అధికారుల తీరు, సమాచార లోపం వల్ల లబ్దిదారులు కష్టాలు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లాలో పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకున్న ఉదాహరణను పరిగణనలోకి తీసుకుని, ఇక్కడ కూడా విచారణ జరిపి న్యాయం చేయాలని లబ్దిదారులు కోరుతున్నారు.

# జర్నలిస్టులు లేకుంటే పార్టీలు లేవు... నాయకుడు లేడు

- జర్నలిస్ట్ కేపీ వాహనం పై దాడి బాధాకరం
- తెలంగాణలో మీడియాపై దాడులు మంచి సంస్కృతి కాదు...
- మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్

**షాద్ నగర్ జులై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్.. షాద్నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఖాజపాషా (కే పి) షాద్నగర్ లో.. వార్తలు ఉన్నది ఉన్నట్టు రాస్తుంటే.. కొంతమంది దుండగులు.. వాహనం ధ్వంసం చేయడం అద్దాలు పగలగొట్టడం.. మంచి చర్య కాదని.. సీనియర్ జర్నలిస్ట్ స్టిక్కర్ శ్రీకాంత్ తెలియజేస్తూ.. జర్నలిస్టులు లేకుంటే పార్టీలు వెలుగులోకి రావు.. జర్నలిస్టులు లేకుంటే నాయకులు పుట్టరు.. అలాంటి జర్నలిస్టులపై దాడులు ఎంతవరకు ప్రశ్నించారు.



జర్నలిస్టు వాహనాన్ని ధ్వంసం చేసిన సంఘటనలో షాద్ నగర్ లో.. సీనియర్ జర్నలిస్ట్...తో.. మహేశ్వరం సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ భేటీ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జర్నలిస్టులు వ్యతిరేక వార్తలు రాస్తే చట్టపరంగా వెళ్లాలి.. లేదా పత్రిక పరంగా ఖండించాలి.. అంతే తప్ప అప్రజాస్వామికంగా దాడులకు పాల్పడడం సరికాదని అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న ఇలాంటి చర్యలను సహించ కూడదని, చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిజాలు రాసే జర్నలిస్టులపై దాడులకు పాల్పడితే ప్రజాసంఘాల ద్వారా అండగా ఉంటామని, వారి తరఫున పోరాటానికి సిద్ధమని స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కేపీ వాహనంపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు శాశ్వతం కాదని కానీ జర్నలిస్టులు శాశ్వతం అని ప్రభాకర్ స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనాలను సహించబోమని నిందితులు ఎవరైనా చట్టపరంగా శిక్షించాలని మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

# వేములవాడలో బీజేపీ ఎన్నికల కార్యశాల



**సిరిసిల్ల, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించారు. మండలాధ్యక్షుడు మల్యాల మారుతి అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ముఖ్య అతిథిగా హాజరై, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఎన్జీఆర్ఎస్ కింద గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టిందని, తెలంగాణకు రూ.12 లక్షల కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. గత 10 ఏళ్ల BRS , ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో గ్రామ పంచాయతీల అభివృద్ధి?పోయిందని విమర్శించారు. బీజేపీకి కార్యకర్తలే బలం అని, రాబోయే ఎన్నికల్లో విజయాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షుడు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి, జిల్లా కౌన్సిల్ మెంబర్ మహేష్, సీనియర్ నాయకులు, బీజేవైఎం ప్రతినిధులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్‌చార్జులు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు



**మంచిర్యాల, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అందుగులపేట సాయి మిత్ర గార్డెన్స్‌లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు, కొత్త రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మహిళల ఆర్థిక స్వయంసక్తి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీఆర్డీవో, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## టి యు డబ్ల్యూ జే (ఐజు) వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా చీర్ల ఆంజనేయులు

### ప్రధాన కార్యదర్శిగా నరసింహ రాజ్..

**హైదరాబాద్/ జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వనపర్తి జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా తృతీయ మహాసభల సందర్భంగా వనపర్తి జిల్లా తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ (టెమాజ్ జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. జిల్లా అధ్యక్షుడిగా చీర్ల ఆంజనేయులు (ఎన్టీవీ), ప్రధాన కార్యదర్శిగా నరసింహ రాజ్ (99 టీవీ), కోశాధికారిగా ఎం.అరుణ్ కుమార్ (బిగ్ టీవీ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని పలువురు అభినందించారు.

# ఆరు నెలలుగా అందని జీతాలు....

మండల పంచాయతీ అధికారి పి. రవికి వినతిపత్రం



నల్లబెల్లి,జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్): పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే మంజూరు చేయాలని వారం రోజులలో మా సమస్య పరిష్కరించని యెడల విధులు బహిష్కరించనున్నట్లు మండల ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ కల్లెపల్లి రఘువరన్.సాటిక రజినీకాంత్ రెడ్డి.ఎండీ అఫ్రోజ్ ల ఆధ్వర్యంలో మండల పంచాయతీ అధికారి పసరగొండ రవికి వినతిపత్రం అందజేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో (32) జిల్లాలలో (1579)మంది ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా మండల స్థాయిలో వివిధ గ్రామాల్లో క్లస్టర్ ప్రకారం గా విధులు నిర్వహిస్తున్నామన్నారు కాగా రాష్ట్రం లో విధులలో ఉన్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల లకు ఈ సంవత్సరం జనవరి నెల నుండి మా వేతనములు కమీషనర్ కార్యాలయం హైదరాబాద్ ద్వారా పొందుతున్నాము. ఈ - పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా మేము 2015 వ సంవత్సరం నుండి విధులు నిర్వహిస్తున్నా ప్రభుత్వం వారు మాకు ఇంతవరకు ఎలాంటి ఉద్యోగ భద్రత కాని, ఎలాంటి సౌకర్యాలు కాని కల్పించలేదు.కావున దయామయులైన తమరు మా చిరు ఉద్యోగుల ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొనిగత 10 సంవత్సరాల నుండి మేము ఎదురుచూసే హెచ్ఆర్.పాలసీ ని వెంటనే అమలు అయ్యే విధంగా తమరి ద్వార ప్రభుత్వానికి నివేదిక పంపాలని, వెంటనే పెండింగ్ లో ఉన్న ఏప్రిల్, మే, జూన్ -2025 వరకు గల మూడు నెలల వేతనాలు చెల్లించాలని తమరిని కోరనైనది. ఈ నేపథ్యంలో జూలై 23 నుండి శాంతియుత విధానంగా మా సమస్యలను ఉన్నత అధికారులు గమనించేలా చేయడానికి ఈ-పంచాయతి ఆపరేటర్ల సంఘం తమరితో మనవి చేసుకుంటున్నామని ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం మా సమస్యలు వారం రోజులలో పరిష్కరించాలని లేనియెడల విధులు బహిష్కరిస్తామని వారు తెలిపారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై దశల వారీగా పోరాటం

మండల తహసిల్దార్ ముప్పు కృష్ణకు వినతిపత్రం.



నల్లబెల్లి,జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్): ఉపాధ్యాయుల సమస్యలపై దశలవారీగా పోరాటానికి యూఎస్పిసి. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపునిచ్చింది బుధవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మండల నాయకులు కందుల గోవర్ధన్, కత్తి కుమారస్వామి ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ ముప్పు కృష్ణ కు వినతిపత్రం అందించడం జరిగింది ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల ప్రకారం.ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్లు వెంటనే చేపట్టాలి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ప్రతి తరగతికి ప్రత్యేక గది ఉండాలి ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు వెంటనే చేపట్టాలి పెండింగ్లో ఉన్న డీఏలు మంజూరు చేయాలి పి ఆర్ సి.ను ప్రకటించాలి సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చేసిన సమ్మె కాలానికి వేతనం వెంటనే విడుదల చేయాలన్నారు. గురుకులాలలో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించాలి ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా పంపించే జీవో 25 ను వెంటనే రద్దు చేయాలి అక్రమ డిప్యుటేషన్లను తొలగించాలి పెండింగ్ వేతనాలు చెల్లించాలి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావలసిన బకాయిలు అందించాలని. అనేక సమస్యలపై దశలవారీగా పోరాటానికి సిద్ధం కావడానికి యుఎస్పిసి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపునిస్తూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది గత మూడు నెలలుగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు వేతనాలందక ఇబ్బంది పడుతున్నారు వారికి వెంటనే వేతనాలు మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మండల నాయకులు శంకర్,కొమురయ్య,బిక్షపతి పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే నేరుగా జైలుకే




కమాన్‌పూర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): సామాజిక మాధ్యమాల్లో చట్టవ్యతిరేక, రెచ్చగొట్టే పోస్టులపై 24x7 నిఘా కొనసాగుతుందని గోదావరిఖని టూటౌన్ సీఐ నక్క ప్రసాద్ రావు హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ట్విటర్, ఫేస్‌బుక్, వాట్సాప్ వేదికగా రాజకీయ నేతలు, మత ప్రముఖులపై అభ్యంతరకర పోస్టులు పెడుతున్న వారిపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం-2000 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు, పుకార్లు ప్రచారం చేసినా జైలు శిక్ష, జరిమానా, జీవిత ఖైదు వరకూ శిక్షలు పడే అవకాశం ఉందని స్పష్టం చేశారు. పోస్టులు పెట్టేముందు, ఫార్వర్డ్ చేయేముందు అవి నిజమా కాదా అనే విషయాన్ని పరిశీలించాలని సూచించారు. మత, కుల విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించిన వారిపై సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా కొనసాగుతుందని తెలిపారు.

# పెద్దమ్మ తల్లి ఆలయంలో మాజీ మేయర్ సునీల్ రావు ప్రత్యేక పూజలు



కరీంనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): 33వ డివిజన్ భగత్ నగర్‌లోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయాన్ని మంగళవారం మాజీ మేయర్ వై. సునీల్ రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్ పనులను పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కోలకాని నర్సయ్య, ప్రధాన కార్యదర్శి పండుగ నాగరాజు, సంఘ కార్యవర్గ సభ్యులతో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనులపై తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.

# భారీ వర్షాలపై కలెక్టర్లతో కేంద్ర మంత్రి బండి సంజయ్ సమీక్ష



కరీంనగర్ -సిరిసిల్ల, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ న్యూఢిల్లీలో పార్లమెంట్ సమావేశాల్లో బిజీగా ఉన్నప్పటికీ కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లతో ఫోన్ ద్వారా పరిస్థితిని సమీక్షించారు.వర్షాల ప్రభావంపై ఆరా తీసిన మంత్రి గారు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్లు స్పందిస్తూ, జిల్లాల్లో ప్రత్యక్ష నష్టం సంభవించలేదని, పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వర్షం వల్ల తలెత్తే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. వర్షాల నేపథ్యంలో కేంద్రం నుంచి సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

# రామడుగులో బీజేపీ ఎన్నికల కార్యశాల

కాంగ్రెస్‌పై గంగాడి విమర్శలు



పెద్దపల్లి, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): రామడుగు మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాలలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఆరు గ్యారంటీలు, 420 హామీలతో మోసం చేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ రాజకీయ డ్రామాలు మొదలుపెట్టిందని, బీసీ రిజర్వేషన్ల అంశాన్ని కుటిల రాజకీయంగా వాడుకుంటోందని ఆయన ఆరోపించారు. ముస్లింలకు 10% రిజర్వేషన్ వర్తించేలా బీసీలకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పారని, రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో బీజేపీ కాషాయ జెండా ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విశ్వాసం ఉందని, గ్రామాభివృద్ధి కేంద్ర నిధులతోనే జరుగుతోందని తెలిపారు.కార్యక్రమంలో మేకల ప్రభాకర్ యాదవ్, మోడీ రవీందర్, ఉప్పు రాంకిషన్, జిన్నారం విద్యాసాగర్, ఒంటెల కరుణాకర్ రెడ్డి, జాడి బాల్ రెడ్డి, ఉప్పు శ్రీనివాస్ పటేల్, బండ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడవెల్లి పాఠశాలలో పిఆర్టీయూ సభ్యత్వ కార్యక్రమం




కందుకూరు, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని గుమ్మడవెల్లి ఎంపీ యుపిఎస్ పాఠశాలలో పిఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం చేపట్టిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దేవేందర్, గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్, అసోసియేట్ కట్ట గోపాల్, ధనంజయ, గోవర్ధన్, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ధర్మనాయక్, ఉపాధ్యాయులు శ్రీకాంత్, భరత్ సహకారంతో కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు పిఆర్టీయూ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా నాయకులు వివరించారు.

# కల్వకుర్తి బస్ స్టేషన్‌లో మహాలక్ష్మి పథక విజయోత్సవం




కల్వకుర్తి, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారతకు దోహదపడుతున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం 200 కోట్ల ప్రయాణాల మైలురాయిని దాటిన సందర్భంగా కల్వకుర్తి బస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "2023 డిసెంబర్ 9న ప్రారంభమైన మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు రూ.6700 కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 97 డిపోలు, 341 బస్ స్టేషన్లలో సంబరాలు నిర్వహించాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది" అని తెలిపారు.ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామికులు, అధికారులు పథకం విజయానికి కృషి చేస్తున్నారని, ప్రతి డిపోలో ఉత్తమ డ్రైవర్లు, కండక్టర్లను సత్కరించాలంటూ ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. మహిళలు నెలకు సగటున రూ.45 వేల వరకు ప్రయాణ ఖర్చు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, ప్రముఖ నాయకులు, ప్రయాణికులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. మహిళల సాధికారత దిశగా మహాలక్ష్మి పథకం కీలకంగా నిలుస్తోందని ఎమ్మెల్యే నారాయణరెడ్డి అభిప్రాయపడ్డారు.

# వేములవాడలో మహాలక్ష్మి పథక విజయోత్సవం




వేములవాడ, జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్): మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం 200 కోట్ల ప్రయాణాల మైలురాయిని దాటిన సందర్భంగా వేములవాడ ఆర్టీసీ డిపోలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు.వేములవాడ డిపో పరిధిలో 1.55 కోట్ల ప్రయాణాల ద్వారా ?57.66 కోట్లు ఆదా అయినట్లు తెలిపారు. మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు.తిప్పాపూర్ బస్టాండ్ కు త్వరలోనే నూతన శోభ కలగబోతుందని, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్, వడ్డీ లేని రుణాలు వంటి పథకాలతో మహిళల సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# కరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీలో వరద నీరు

తోట సాగర్ సహాయక చర్యలు



కరీంనగర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): బుధవారం కురిసిన భారీ వర్షంతో హౌసింగ్ బోర్డు కాలనీలోని పలు ఇళ్లలోకి వరద నీరు ప్రవేశించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ స్థానిక బీజేపీ శ్రేణులతో కలిసి తక్షణ సహాయక చర్యలు చేపట్టారు. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితిని మున్సిపల్ కమిషనర్, కలెక్టర్‌కు వివరించి మున్సిపల్ సిబ్బందితో నీటి తొలగింపు పనులు చేపట్టించారు. శివాలయం నుండి బైపాస్ రోడ్డులోని వరద నీరు కూడా క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు శ్రీనివాస్, మహేష్, సంజీవ్, సుధాకర్, రవి, రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్బితం జలపాతం అభివృద్ధికి రూ.6 కోట్లు మంజూరు



**పెద్దపల్లి, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెద్దపల్లి నియోజకవర్గంలోని సబ్బితం గట్టు సింగారం జలపాతం అభివృద్ధికి పర్యాటక శాఖ రూ.6 కోట్లు మంజూరు చేసింది. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం స్పందించింది. జలపాతాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, పర్యాటకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. గతంలో పలువురు ప్రజాప్రతినిధులు అభివృద్ధి హామీలు ఇచ్చినా, ప్రజా ప్రభుత్వంలోనే నిధుల మంజూరు సాధ్యమైందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ నిధుల మంజూరుకు సీఎం రేవంత్ రెడ్డి, పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు గారికి ఎమ్మెల్యే విజయరమణ రావు కృతజ్ఞతలు తెలిపారు.

## గండి మైసమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన

### - పాల్గొన్న మంత్రి వివేక్



**చెన్నూర్, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చెన్నూర్ పట్టణంలోని గండి మైసమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లింపు చేశారు. ఈ సందర్భంగా ప్రజల సుఖసంతోషాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం దేవీ ఆశీర్వాదం కోరుతూ మంత్రి ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ఘనంగా అభినందించారు. కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు, ఆలయ నిర్వాహకులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎసీపీ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి వివేక్



**పెద్దపల్లి, జూలై 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తండ్రి మృతి నేపథ్యంలో ఎసీపీ కృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి వివేక్ వెంకటస్వామి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వ తరఫున సానుభూతి వ్యక్తం చేశారు.

## ఉచిత కంటి శస్త్రచికిత్సలతో 25 మందికి వెలుగు



**కరీంనగర్, జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్లగొండ క్యాంపు ద్వారా ఎంపికైన 25 మంది ఆర్థికంగా వెనుకబడినవారికి ఉచిత క్యాటరాక్ట్ సర్జరీ నిర్వహించి డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా చిదురు సురేష్ గారు, రేకుర్తి లైన్స్ క్లబ్ వైస్ చైర్మన్, ఆర్యవైశ్య సేవా కేంద్రం అధ్యక్షుడు లబ్ధిదారులను పరామర్శించారు. సేవా కార్యక్రమం పట్ల స్థానికంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## ప్రజా పోరాటాలతోనే సమస్యల పరిష్కారం సిపిఐ నేతలు



**వనపర్తి, జూలై 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జిల్లాలో ప్రజా పోరాటాలతోని ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ అన్నారు. వనపర్తి అంబేద్కర్ చౌక్ లో ఆత్మకూరు సిపిఐ జిల్లా మహాసభలకు వెళ్లే వాహనాలను భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ ఎర్రజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. దున్నేవాడికి భూమికోసం పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాల కోసం రైతులకు రుణమాఫీ కోసం,కూలీలకు గిట్టుబాటు ధర కోసం, రైతుకు గిట్టుబాటు రేటు కోసం సిపిఐ పోరాడుతూ వస్తోందన్నారు. వందేళ్ళ సిపిఐ పోరాటంలో ఎన్నో విజయాలను సాధించిందన్నారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేసి తాగు సాగునీరు సంక్షేమ పథకాల కోసం పోరాడాలు ఉన్నారు. అందుకు సిపిఐ లో చేరాలన్నారు. అనంతరం వాహనాలలో ఆత్మకూర్ బయలుదేరి వెళ్లారు. జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, పానగల్ మండల కార్యదర్శి డంగు కురుమయ్య, పెంటయ్య, పెద్ద హనుమంతు, జ్యోతి తదితరులుర పాల్గొన్నారు.

## పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశానికి ఎంపీ వద్దిరాజు హాజరు...



**న్యూ ఢిల్లీ, జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశానికి హాజరయ్యారు. ఢిల్లీలో బుధవారం సాయంత్రం జరిగిన సమావేశానికి సంఘం ఛైర్మన్ తర్కరే సునీల్ దత్తాత్రే అధ్యక్షత వహించారు. పెట్రోలియం, సహజ వాయువు ఉత్పత్తులు, వాటి ధరల హెచ్చుతగ్గులు, వినియోగదారుల అవసరాలు, వారికి అందుతున్న సేవలు, డిమాండ్, మరింత మెరుగైన, నాణ్యమైన సేవలను త్వరితగతిన అందించేందుకు ఇప్పుడు తీసుకుంటున్న, ఇకముందు చేపట్టవలసిన చర్యలు, ప్రమాదాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి సమావేశం చర్చించింది. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు పలు సూచనలు చేశారు, సలహాలిచ్చారు. సమావేశంలో పెట్రోలియం, సహజవాయువు శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నారాయణపల్లిలో వరద నివారణ చర్యలు

### ▫ కార్యదర్శి పాపన్న చొరవ



**నారాయణపల్లి, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నారాయణపల్లి గ్రామంలో లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ఇళ్లలోకి ప్రవేశించే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో కాలనీ వాసులు సమస్యను కార్యదర్శి సాదుల పాపన్న దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తక్షణ స్పందనతో జేసీబీ సహాయంతో కాలువలోని పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలను తొలగించి నీటి ప్రవాహానికి మార్గం కల్పించారు. ఈ చర్యతో ఇళ్లలోకి నీరు ప్రవేశించే ప్రమాదం నివారించబడింది, కాలనీ ప్రజలు ఉపశమనం పొందారు. స్థానికంగా కార్యదర్శి చొరవ ప్రశంసలు పొందుతోంది.

## మహాలక్ష్మి పథకం మహిళలకు గౌరవం, ఆర్థిక వెసులుబాటు



**కరీంనగర్, జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో 200 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిపిన సందర్భంగా కరీంనగర్ బస్టాండ్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు అసలైన గౌరవం, ఆర్థిక స్వావలంబన కల్పిస్తోందని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు అద్దె బస్సుల యజమానులుగా మారడం గర్వకారణమన్నారు. కరీంనగర్ రీజియన్‌లో ఇప్పటివరకు 4.83 కోట్ల ప్రయాణాలు, ?201.82 కోట్ల లబ్ధి నమోదైంది. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, బస్టాండ్లలో కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా భద్రతా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో విజేత విద్యార్థులకు బహుమతులు, ఆర్టీసీ అధికారులు, కలెక్టర్, సిపి బస్సులో కలెక్టరేట్ వరకు ప్రయాణించారు. ఆర్టీసీ అధికారులు, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరిత న్యాయం

### ▫ కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితంగా న్యాయం అందించాలంటూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో అధికారులకు సూచనలు చేశారు. కేసుల పురోగతి, పరిహారం చెల్లింపు, హాస్టళ్ల మౌలిక వసతులు, దుకాణాల కేటాయింపు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. కులాంతర వివాహాలకు ప్రోత్సాహం, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, నిరుద్యోగులకు శిక్షణ, రుణాలు వంటి అంశాలను సభ్యులు ప్రస్తావించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ఎఫ్ఐఆర్, చార్జిషీట్, విచారణ అంశాల్లో వేగవంతమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, ప్రాసిక్యూటర్లు, వెల్ఫేర్ అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల్లో ఆటపాటలతో విద్య

### - కలెక్టర్ పమేలా సందర్శన



**కరీంనగర్, జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
చామనపల్లి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నూతన సిలబస్ ప్రకారం ఆటపాటలతో విద్య బోధించాలంటూ సూచించారు. చిన్నారులతో మమేకమై గేయాలు పాడుతూ బోధనలో పాల్గొన్నారు. గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన పోషకాహారం, బరువు తక్కువ పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ, ఎన్ఆర్సికి రిఫర్ చేయాలంటూ ఆదేశాలు ఇచ్చారు. అదే రోజు ప్రాథమికోన్నత పాఠశాల, ఆరోగ్య కేంద్రం కూడా సందర్శించిన కలెక్టర్, టీచింగ్ మెటీరియల్, హాజరు నమోదు, ఆరోగ్య మహిళ పరీక్షలు వంటి అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి వెంకటరమణ, సిడిపిఓ సబిత, మెడికల్ ఆఫీసర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## తాడూరులో విద్యాసంస్థల బంద్ విజయవంతం




**తాడూరు, జూలై 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు తాడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలు బంద్ చేశారు. ఈ బంద్‌లో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా సమితులు పాల్గొన్నాయి. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మారేడు శివశంకర్ నేతృత్వంలో విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఏ రమేష్, గొర్ల సత్యం, ఏ ఆనందు, ఏం లక్ష్మయ్య, ఎస్ అశోకు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎలిగేడు లో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు.



**ఎలిగేడు, జూలై 23(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటి శాఖ పురపాలక మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలను ఎలిగేడు మండల కేంద్రంలో గురువారం పెద్దపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సూచన మేరకు ఘనంగా నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి అన్నారు. ఈ వేడుకలకు మండలంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ హాజరు కావాల్సిందిగా వారు కోరారు.



చంద్ర శేఖర్ ఆజాద్ వేషధారణలో
ఆమనగల్లు బాలుడు విడియాల సాయి నిహాస్....

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి భారీ మెజార్టీ ఖాయం

**- వెంకటేశ్వర్ రెడ్డి**

**వనపర్తి, జూలై 23: (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బీజేపీకి మద్దతు తెలిపారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.
సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలపై కమలం పతాకం ఎగిరేలా చేస్తున్న సన్నాహకాల్లో భాగంగా ఆయన మాట్లాడారు. ప్రజలు ఈసారి తప్పకుండా బీజేపీకి అవకాశం ఇవ్వాలని యువత, మహిళలు, రైతులు మనస్ఫూర్తిగా నిర్ణయించుకున్నారని వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.
కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వ పాలన అవినీతి లేకుండా, సుభిక్షంగా, సురక్షితంగా సాగుతుండటం ప్రజల్లో విశ్వాసం పెంచిందని చెప్పారు.



**కేంద్ర పథకాలు – ప్రతి గడపకు**
ప్రధానమంత్రి మోదీ పాలనలో ప్రారంభించిన పథకాలు – ఆయుష్మాన్ భారత్, సుకన్య సమృద్ధి యోజన, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, అటల్ పెన్షన్ యోజన, పీఎం ఆవాస్ యోజన వంటివి ప్రజల ??రాల వరకు చేరాయని పేర్కొన్నారు.

**గ్రామ, వ్యక్తిగత, దేశ అభివృద్ధి –మూడుఅంశాల్లో పురోగతి**
గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైన్లు, వైకుంఠధామాలు, రైతు వేదికల నిర్మాణం జరిగిందని వ్యక్తిగతంగా మహిళలకు, యువతకు లబ్ధి కలిగించేవి పలు పథకాలు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. దేశ స్థాయిలో ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ నిర్మూలన, రామమందిర నిర్మాణం, కరోనా టీకాలు, ఆర్మీ అభివృద్ధి, భారత ఆర్థిక వ్యవస్థ మూడవ స్థానంలో నిలవడం వంటి విషయాలు మోదీ పాలన విజయాలుగా పేర్కొన్నారు.

**ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీజేపీ సిద్ధం**
ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీజేపీ సిద్ధంగా ఉందని, కార్యకర్తలుగా మేము మోదీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రజలు మూడోసారి బీజేపీకి అధికారం ఇచ్చినట్లుగానే, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా భారీ మెజార్టీతో గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేశారు.

# దేశంలో భారీ ఉగ్రకుట్ర భగ్నం..

## నలుగురు ఉగ్రవాదులు అరెస్ట్



**న్యూఢిల్లీ జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అల్ ఖైదా ఉగ్రవాద సంస్థ భారత్‌లో భారీ దాడులకు ప్లాన్ చేసింది. అయితే అల్ ఖైదా కుట్రను గుజరాత్ కు చెందిన ఏటీఎస్ పోలీసులు భగ్నం చేశారు. అల్ ఖైదాతో సంబంధం ఉన్న నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఇద్దరిని గుజరాత్‌లో అరెస్ట్ చేయగా.. ఒకరిని ఢిల్లీ లో, మరొకరిని నోయిడా లో అదుపులోకి తీసుకున్నారు.పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత్ పాకిస్థాన్‌లోని పలు ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. అల్ ఖైదాకు సంబంధించిన ఉగ్రవాద శిబిరాలపై కూడా భారత ఆర్మీ దాడులకు పాల్పడింది. ఆ సంస్థకు చెందిన పలువురు ప్రముఖులను మట్టుబెట్టింది. దాంతో అప్పట్లోనే అల్ ఖైదా భారత్‌కు వార్నింగ్ ఇచ్చింది. ఈ క్రమంలో ఇండియన్ ఇంటెలిజెన్స్ అధికారులు అప్రమత్తయ్యారు. దేశంలో ఉగ్రవాదుల కదలికలపై నిఘా పెంచారు. ఫలితంగా ఇప్పటికే పలు ఉగ్రకుట్రలు భగ్నం అయ్యాయి. తాజాగా మరో నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ నలుగురు ఉగ్రవాదులను మహమ్మద్ ఫైక్, మహమ్మద్ ఫర్దీన్, సెపుల్లా కురేషి, జీషన్ అలీగా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం వారిని అధికారులు విచారిస్తున్నారు.

# రామునిపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**సుల్తానాబాద్, జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రామునిపల్లి, కనుకుల, మంచరామి గ్రామాల్లో రూ.1.36 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణం, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ వంటి పథకాలతో ప్రజలకు మేలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బిజినపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ గైక్వాడ్







**నాగర్‌కర్నూల్, జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ బుధవారం బిజినపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు, క్రైమ్ రేట్ తగ్గింపు చర్యలు, పై అధికారులకు సమాచారం వంటి అంశాలపై సిబ్బందికి సూచనలు చేశారు.అనంతరం తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీ సందర్శించి, విద్యార్థులకు భవిష్యత్తు దిశానిర్దేశం చేశారు. సోషల్ మీడియా, డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, స్వీయ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని యువతకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్, సీఐ కనకయ్య, ఎస్సై నాగశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండలో విద్యాసంస్థల బంద్ విజయవంతం




**వెల్దండ, జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
విద్యా రంగ సమస్యలపై పిడిఎస్యు విద్యార్థి సంఘం పిలుపు మేరకు వెల్దండ మండల కేంద్రంలోని స్కూళ్లు, జూనియర్ కాలేజీలు బంద్ చేశారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ, పెండింగ్ స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్, ప్రైవేట్ స్కూల్ ఫీజు నియంత్రణ చట్టం, ఖాళీ పోస్టుల భర్తీ, జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం, గురుకుల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి డిమాండ్ చేశారు.అవసరమైతే కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, అసెంబ్లీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వినోద్, కార్తీక్, అనిల్, రామ్, సాయి, నితిన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాక్ విమానాలకు గగనతల నిషేధం మరోసారి పొడిగింపు



**న్యూఢిల్లీ జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పాకిస్థాన్ ఎయిర్‌లైన్స్ విమానాలకు మన గగనతల నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ఆగస్టు 23 వరకు నిషేధం కొనసాగుతుందని తెలిపింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ విమానాలకు గగనతల నిషేధాన్ని విధిస్తూ ఏప్రిల్ 30న కేంద్రం నిర్ణయించిన విషయం తెలిసిందే. అనంతరం దీన్ని పొడిగిస్తూ వస్తున్నది. తాజాగా మరోసారి పొడిగించింది. ఈ విషయాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ ఎక్స్ వేదికగా వెల్లడించారు.మరోవైపు, పాకిస్థాన్ కూడా భారత విమానాలకు తమ గగగతల నిషేధాన్ని పొడిగించింది. ఆగస్టు 24 వరకు నిషేధం కొనసాగుతుందని తెలిపింది. ఈ నిషేధం ఆగస్టు 24 తెల్లవారుజామున 5:19 గంటల వరకూ అమల్లో ఉంటుందని పాకిస్థాన్ విమానాశ్రయ అథారిటీ తెలిపింది. కాగా, పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో పాక్ ఏప్రిల్ 24న గగనతల నిషేధాన్ని విధించిన విషయం తెలిసిందే.

# దామరచర్ల గురుకుల పాఠశాల సందర్శించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**దామరచర్ల, జూలై 23:**
(నీలగిరి ఎక్స్ ప్రెస్):ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ గురుకుల పాఠశాల విద్యార్థుల ఫిర్యాదులపై ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆకస్మికంగా పాఠశాల సందర్శించారు. భోజన నాణ్యత, ఫుడ్ మెనూ పరిశీలించి, విద్యార్థులతో సమస్యలు తెలుసుకున్నారు.నీటి కొరత, ఫ్యాన్స్, లైట్స్ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థినులు మంచిగా చదివి మిర్యాలగూడకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.“సమస్య ఉంటే నేరుగా నాకు ఫోన్ చేయండి, వెంటనే స్పందిస్తాను” అంటూ విద్యార్థులకు భరోసా ఇచ్చారు.
స్థానికంగా ఈ చొరవకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# విచారణ నుంచి తప్పుకున్న సీజేఐ గవాయ్

**న్యూఢిల్లీ జూలై 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అలహాబాద్ హైకోర్టు జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మ కేసు విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు సీజేఐ బీఆర్ గవాయ్ తెలిపారు. ఇన్‌హౌజ్ కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ పిటీషన్‌పై విచారణలో పాల్గొనడం లేదని సీజేఐ గవాయ్ అన్నారు. ఢిల్లీలోని తన నివాసంలో భారీ స్థాయిలో నోట్ల కట్టలు దొరికిన కేసులో జస్టిస్ యశ్వంత్ వర్మ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

# బిజినెస్

## రూ.10 వేల డౌన్ పేమెంట్‌తో దేశంలో అత్యధికంగా అమ్ముడైన బైక్..

### మైలేజీ 73 కి.మీ



హీరో స్ప్లెండర్ ప్లస్ అనేది భారత మార్కెట్లో అత్యధికంగా అమ్ముడవుతున్న బైక్. గత నెలలో ఈ బైక్ 3 లక్షల 31 వేలకు పైగా అమ్ముడైందని నివేదికలు చెబుతున్నాయి. మీరు హీరో స్ప్లెండర్ ప్లస్ కొనాలని ప్లాన్ చేస్తుంటే మీకు పరిమిత బడ్జెట్ ఉంటే ఈ బైక్ EMI ప్లాన్ గురించి తెలుసుకోండి.మీరు కేవలం 10 వేల రూపాయల డౌన్ పేమెంట్‌తో హీరో స్ప్లెండర్ ప్లస్‌ను కొనుగోలు చేసి, ఆపై ప్రతి నెలా EMI చెల్లించి కొనుగోలు చేయవచ్చు. ఈ బైక్‌పై రుణం తీసుకుని కొనుగోలు చేయాలంటే ఎంత EMI చెల్లించాల్సి ఉంటుంది? దానితో పాటు దానిపై మీరు ఎంత వడ్డీ చెల్లించాల్సి ఉంటుందో తెలుసుకుందాం.బైక్‌దేఖో వెబ్‌సైట్ ప్రకారం.. ఢిల్లీలో హీరో స్ప్లెండర్ ప్లస్ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ. 77,176. మీరు దీన్ని ఢిల్లీలో కొనుగోలు చేస్తే మీరు RTO (రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్) కోసం రూ. 6,475, ఇన్సూరెన్స్ రూ. 6,950 చెల్లించాలి. ఈ అదనపు ఖర్చులతో బైక్ ఆన్-రోడ్ ధర దాదాపు రూ. 91,541 అవుతుంది.ప్రతి నెలా ఎంత EMI చెల్లించాలి?: మీరు రూ.10,000 డౌన్ పేమెంట్ చెల్లించి మిగిలిన మొత్తంపై రూ.81,541 రుణం తీసుకోవాలి. ఈ రుణంపై వార్షిక వడ్డీ రేటు 9.7 శాతం అయితే, మీరు 36 నెలల పాటు ప్రతి నెలా దాదాపు రూ.2,620 ఈఎంఐ చెల్లించాల్సి ఉంటుంది. మీరు ఈ బైక్ లోన్‌ను 4 సంవత్సరాలకు తీసుకుంటే ఈఎంఐ మొత్తం దాదాపు 2 వేల రూపాయలు అవుతుంది. అదేవిధంగా ఈ లోన్‌ను 5 సంవత్సరాలకు తీసుకుంటే అదే మొత్తం రూ. 1 వేల 720 అవుతుంది.ఇక మైలేజీ విషయానికొస్తే.. హీరో స్ప్లెండర్ ప్లస్ బైక్ లీటరుకు 73 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందని ARAI పేర్కొంది. 9.8 లీటర్ ఇంధన ట్యాంక్‌తో ఇది సుదూర ప్రయాణాలకు కూడా అనుకూలంగా ఉంటుంది. ఫుల్ ట్యాంక్‌తో ఈ బైక్‌ను 715 కిలోమీటర్ల వరకు నడపవచ్చు. ఇంకో విషయం ఏంటంటే ప్రాంతాలను బట్టి ధరల్లో తేడా ఉండవచ్చు. అలాగే వడ్డీ రేట్లలో కూడా తేడా వల్ల ఈఎంఐ కూడా పెరగవచ్చని గుర్తించుకోండి.

## శ్రావణ మాసం వేళ మహిళలకు బిగ్ షాక్.. ఇప్పుడు తులం గోల్డ్ రేటు ఎంతో తెలిస్తే..!



బాబోయ్ బంగారం భగ్గుమంటోంది గోల్డ్ ప్రియులకు షాకిస్తూ ఏకంగా లక్ష రూపాయలు దాటేసింది. వచ్చేది శ్రావణమాసం పెళ్లిళ్ల సీజన్ కావడం, వరుస పండుగల నేపథ్యంలో ప్రజలు ఎక్కువగా బంగారం కొనేందుకు ప్లాన్ చేస్తుంటారు. కానీ, ఊహించని విధంగా పసిడి పరుగులు తీస్తోంది. గతంలో ఒకటి రెండు సార్లు తగ్గిన బంగారం ధర నూతన రికార్డు సృష్టించింది. ఇటీవలి కాలంలో పసిడి కదలికలు కాస్త అటు ఇటుగా పెరుగుతూ తగ్గుతూ వచ్చాయి. కానీ, జులై 23నాటికి పెరిగిన పుత్తడి ధరలు చరిత్రలోనే సరికొత్త మైలురాయిని తాకాయి. తాజాగా భారీగా పెరిగిన బంగారం ధరలు సామాన్యుల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్ సహా దేశంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో ఇవాళ్టి బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.

భారతదేశం - ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.10,130లకు చేరుకుంది. అదే 22 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.9,286లు. కాగా, 18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.7,598లకు చేరింది.

-ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర 10గ్రాములు రూ.1,01,450, 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.93,010 లుగా ఉంది.

- ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర 10గ్రాములు రూ.1,01,300, 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.92,860 ఉంది.

- చెన్నైలో 24 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.1,01,300 ఉండగా.. 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.92,860 గా ఉంది.

-బెంగళూరులో 24 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.1,01,300, 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.92,860 గా ఉంది.

- హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పదిగ్రాముల ధర 10గ్రాములు రూ.1,01,300 ఉంటే.. 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.92,860 లుగా ఉంది.

-విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర 10గ్రాములు రూ.1,01,300, 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.92,860 లుగా ఉంది.

## భారత వృద్ధికి టారిఫ్‌ల దెబ్బ

### -జిడిపి అంచనాలకు ఎడిబి కోత
### -ఈ ఏడాది 6.5 శాతమే




చెన్నయ్

భారత వృద్ధి రేటు అంచనాలకు ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎడిబి) కోత పెట్టింది. ఎడిబి తన తాజా ఆసియన్ డెవలప్‌మెంట్ అవుట్‌లుక్ నివేదికను విడుదల చేసింది. ఆ వివరాలు.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో భారత జిడిపి 6.5 శాతానికే పరిమితం కానుంది. ఇంతక్రితం ఈ అంచనా 6.7 శాతంగా పేర్కొంది. అమెరికా ఇటీవల అమలు చేసిన టారిఫ్ విధానాలు భారత ఎగుమతులను ప్రభావితం చేయడమే ఈ తగ్గింపుకు ప్రధాన కారణం. అయినప్పటికీ.. బలమైన దేశీయ డిమాండ్, అనుకూల రుతుపవనాలు, దృఢమైన సేవల రంగం భారతదేశాన్ని ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలబెడతాయని ఎడిబి పేర్కొంది. వచ్చే ఏడాది 2026-27లో 6.7 శాతం వృద్ధి ఉండొచ్చని తెలిపింది. 2025-26లో ద్రవ్యోల్బణం 3.8 శాతంగా ఉండొచ్చు. 2026లో ఆసియా 4.6 శాతం పెరగొచ్చు. ఇంతక్రితం ఈ అంచనా 4.7 శాతంగా ఉంది.

## భారత్‌దే వన్డే సిరీస్

### -మూడో వన్డేలో ఇంగ్లండ్‌పై అద్భుత విజయం
### -ఆరు వికెట్లతో క్రాంతి గౌడ్ విజృంభణ





చెస్టర్ లీ స్ట్రీట్

ప్రతిష్టాత్మక వన్డే ప్రపంచకప్ టోర్నీకి ముందు భారత మహిళల జట్టు సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటింది. టీ20 సిరీస్ గెలిచి కొత్త చరిత్ర సృష్టించిన టీమ్‌ఇండియా వన్డే సిరీస్ దక్కించుకుని ఔరా అనిపించింది. మంగళవారం అర్ధరాత్రి ముగిసిన మూడో వన్డేలో భారత్ 13 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. తద్వారా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుంది. భారత్ నిర్దేశించిన 319 పరుగుల లక్ష్యఛేదనలో యువ పేసర్ క్రాంతి గౌడ్(6-52) ఆరు వికెట్ల విజృంభణతో ఇంగ్లండ్ 49.5 ఓవర్లలో 305 పరుగులకు ఆలౌటైంది.కెప్టెన్ సీవర్ బ్రంట్(105 బంతుల్లో 98, 11ఫోర్లు) తృటిలో సెంచరీ చేజార్చుకోగా, ఎమ్మా ల్యాంబ్(68)అర్ధసెంచరీతో ఆకట్టుకుంది. క్రాంతి దూకుడుతో 8 పరుగులకే ఓపెనర్లు అమీ జోన్స్ (4), బ్యూమాంట్ (2) వికెట్లను కోల్పోయిన ఇంగ్లండ్‌ను సీవర్, ల్యాంబ్ ఆదుకున్నారు. వీరిద్దరు మూడో వికెట్‌కు 162 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అయితే 25 పరుగుల తేడాతో వీరు ఔట్ కావడంతో ఇంగ్లండ్ వికెట్ల పతనం మొదలైంది. అంతకముందు కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ (102) సెంచరీతో టీమ్‌ఇండియా 50 ఓవర్లలో 318-5 స్కోరు చేసింది. కౌర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'తో పాటు సిరీస్ కూడా దక్కింది.

# స్పోర్ట్స్

## అంతర్జాతీయ క్రికెట్‌కు రస్సెల్ గుడ్‌బై

### చివరి టీ20లో భారీ హిట్టింగ్..



కింగ్‌స్టన్

వెస్టిండీస్ బ్యాటర్ ఆండ్రే రస్సెల్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. ఇవాళ అతను తన చివరి టీ20 మ్యాచ్ ఆడేశాడు. ఆస్ట్రేలియాతో జరిగిన ఆ మ్యాచ్‌లో అతను సూపర్ పర్ఫార్మెన్స్ ఇచ్చాడు. ఆఖరి మ్యాచ్‌లో అతను చెలరేగిపోయాడు. 15 బంతుల్లో 36 రన్స్ చేసి అతను ఔటయ్యాడు. 37 ఏళ్ల రస్సెల్ టీ20 కెరీర్‌లో 1122 రన్స్ చేశాడు. అతను 86 మ్యాచ్‌లు ఆడాడు. వాటిల్లో 163 స్ట్రయిక్ రేట్ ఉన్నది. రస్సెల్ తన టీ20 కెరీర్‌లో 61 అంతర్జాతీయ వికెట్లను తీసుకున్నాడు.సబినా పార్క్ మ్యాచ్‌లో విండీస్ ఫస్ట్ బ్యాటింగ్ చేసింది. 20 ఓవర్లలో ఆ జట్టు 8 వికెట్లు కోల్పోయి 172 రన్స్ చేసింది. ఓ దశలో 98 రన్స్‌కే కీలకమైన అయిదు వికెట్లు కోల్పోయిన విండీస్‌ను రస్సెల్ ఆదుకున్నాడు. అతని ఇన్నింగ్స్‌లో నాలుగు సిక్సర్లు, రెండు ఫోర్లు ఉన్నాయి. ఆ లక్ష్యాన్ని ఆస్ట్రేలియా సునాయాసంగా ఛేధించింది. కేవలం రెండు వికెట్లు కోల్పోయి 16వ ఓవర్‌లో ఆ టార్గెట్‌ను అందుకున్నది. జోష్ ఇంగ్లిష్, కెమరూన్ గ్రీన్.. హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. ఆండ్రీ రస్సెల్ ఫీల్డింగ్‌కు వస్తున్న సమయంలో.. ఇరు జట్ల ఆటగాళ్లు అతని గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు. అయిదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లను ఆస్ట్రేలియా కైవసం చేసుకున్నది. దీంతో సిరీస్ ఆసక్తికరంగా మారింది.

## ప్రిక్వార్టర్స్‌లో సింధు

### చైనా ఓపెన్ టోర్నీ



చాంగ్జౌ

బీడబ్ల్యూఎఫ్ చైనా ఓపెన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు ప్రిక్వార్టర్స్‌లోకి దూసుకెళ్లింది. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ పోరులో సింధు.. 21-15, 8-21, 21-17తో టోమోకా మియాజాకి(జపాన్)పై ఉత్కంఠ విజయం సాధించింది. గంటపాటు జరిగిన పోరులో తన(15) కంటే మెరుగైన ర్యాంక్(6)లో ఉన్న మియాజాకిని సింధు చిత్తు చేసింది.ఆఖరి వరకు హెూరాహెూరీగా సాగిన పోరులో తొలి గేమ్ గెలిచిన సింధుకు రెండో గేమ్‌లో ప్రత్యర్థి నుంచి అనూహ్య ప్రతిఘటన ఎదురైంది. అయితే నిర్ణయాత్మక మూడో గేమ్‌లో తన అనుభవాన్ని ఉపయోగిస్తూ సింధు గేమ్‌తో పాటు మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. మరోవైపు పురుషుల డబుల్స్‌లో భారత ద్వయం సాత్విక్ సాయిరాజ్, చిరాగ్‌శెట్టి 21-13, 21-9తో జపాన్ జోడీ కెన్యా మితుహషి, హిరోకి ఒకామురపై అలవోకగా గెలిచి ప్రిక్వార్టర్స్‌లోకి ప్రవేశించింది. మహిళల సింగిల్స్‌లో ఉన్నతి హుడా 21-11, 21-16తో గిల్మోర్‌పై గెలిచి ముందంజ వేసింది.